



జ్ఞాన యోగం


విచారణ

జ్ఞాన బోధావళి








సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

నన్ను "నేను" చేరుకోవటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంధ వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2020050018536

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయి నాథ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

ఓమ్

—:o:—

శ్రీరంగావధూతలవారి

జ్ఞానబోధావలి.

గుంటూరు నాదలి

శ్రీరంగావధూత భక్తజన సమాజ కార్యదర్శియగు
ఆత్మూరి [illegible] మోహనరావుచే ప్రకటింపబడియె.

[illegible] ముద్రాక్షరశాల, మచిలీపట్నము.

1910

వెల 0-4-0] [వెల నాల్గణాలు.

విషయసూచిక

విషయము.	పేజి

ఓం.

శ్రీరంగావధూతలవారి

అనుభవజ్ఞానకీర్తనలు.

1. రాగం, జంఝూటి—ఆదితాళం.

రారా సద్గురుదేవా । వేవేగమె॥

1. రార సద్గురు దేవా । యోరమహాను భావా
నేర మెంచక బ్రోవ । వేవేగమె॥ రారా॥

2. యుక్తా యుక్తము । లెరుగని వాడను
భక్తార్చిత గావ । వేవేగమె॥ రారా॥

3. కనగ్రుడ్డి విన చెవుడు । కనలేను వినలేను
మనవిచే కొనవేర । వేవేగమె॥ రారా॥

4. రాగ రహిత దివ్య । భోగ మహిమ జూపి
బాగుగ నేలరారా । వేవేగమె॥ రారా॥

5. ఇంచుకైనను మొరా । లించవు దీనుల
చంచలతను బాప । వేవేగమె॥ రారా॥

6. ధరరంగ దాసాఖ్యుండు । మఱిమఱి మొఱలిడ
అఱ మరదేలార । వేవేగమె॥ రారా॥

2. రాగం, హిందుస్తాని కాఫీ- ఆదితాళం.

1. నయనారె చందమ్మ । నయము ద్దులమ్మా
భయమోహముల నిల । బాసి యుంటివిగా॥నయ॥

2. ఎందూన నలసట । జెందవీవమ్మా
సందేహ శూన్యము । నొందియున్నావే॥ నయ॥

3. నాదు బిందుకళా । తీతమైనావె
ఆదరించెడి గురు । పాదువు నీవె॥నయ॥

4. గుణరహితమైన । ఘనురాల వమ్మా
అనుమానములు మిమ్ము । నంటవు సున్మా॥ నయ॥

5. మోదఖేదములేని । సాధురాలవే
వాద భేదము మాని । వసియించినావే॥ నయ॥

6. వాసిగ ధరరంగ । దాసుడనమ్మా
మోసమేమిక నన్ను । పోషించుమమ్మా ॥నయ॥

3. రాగం, ఫీలు—ఆదితాళం. (డోరామాదిరి)

1. ఏమి సేతు కొఱగాని జన్మమతి । బాము చూపు

తుందమ్మా ♦ పామరుండ చెడు నోము నోచితిని। కోమ
లాంగి చందమ్మా॥

2. స్వల్పవృత్తి సంకల్పముచే భువి । నల్పుడనై తినో
యమ్మా ♦ చిల్పి చేష్ట యీావల్పుదీర మది । నిల్ప లేను
చందమ్మా॥ ఏమి॥

3. సారవిహీనుని జేరదీసి నెడ । భారము నెంచకోయమ్మా
వేఱు దిక్కు యుపకార మొసగలే । దాదరించు చంద
మ్మా॥ఏమి॥

4. వృక్షము విడచిన పక్షినై తి నా । కక్షయ మొసగు
మోయమ్మా ♦ రక్షణ సేయవె తక్షణ మిలవల
పక్ష మేల చందమ్మా॥ ఏమి॥

5. తుచ్ఛభోగముల స్వేచ్ఛ మేడనే। నచ్చ మెరుగనో
యమ్మా ♦ బిచ్చగాడనై వచ్చినాడ జయ । మిచ్చి
బ్రోవు చందమ్మా॥ ఏమి॥

6. ఈదలేను భవసాగరముననీ । పాదసేవకుడనమ్మా
క్రోధ మేల కడు బీదవానిన। న్నాదరించు చందమ్మా॥
ఏమి॥

7. రంగదాసు సుతుడొంగి సేవ లు । పొంగుచు
జేయునోయమ్మా ♦ అంగనరో పర సంగ మెరుంగక ।
భంగపడితి చందమ్మా ॥ఏమి॥

4. రాగం, ఫీలు—ఆదితాళం.

అమ్మాయిది వినుమా । సత్యమెచం । దమ్మా యిదిగ
నుమా ♦ నమ్మరాదీ మాయ సుఖము । యిమ్మహిజూ
టాని దెలియవె॥ అమ్మా॥

1. సారములేదాని ప్రకృతి । జేరనేమి లాభ మిలలో
దారి గాన లేక వ్యర్థమై । యూరకె చెడి పోకు సుమ్మా॥
అమ్మా॥

2. ఎచ్చటో పరి పూర్ణ మున్నది । హె చ్చుగాగాంచె
దనని ♦ పిచ్చియాశల తోడ వెతల । జొచ్చి మోస
మొందకమ్మా॥అమ్మా॥

3. అంతయు నీ వనెడి యునికి । యెంత దూరము తన
చిచూచిన ♦ వింతగానీలోనె గలదిక । భ్రాంతులను
యెడబాపి జూడుమ॥ అమ్మా॥

4. ఎప్పటికి ముప్పులేదని । ఒప్పుగా నీలోన నీవె
యిప్పుడే మేల్కాంచి జూడుమ । తిప్పలను బడబో
కుభువిలో॥ అమ్మా॥

5. రాగములను గూడి తుచ్ఛ । భోగమనుభవించినెడల
వేగమే సదానంద । యోగివై యుండుట కల్గున॥
అమ్మా॥

6. తనయుడగు రంగావధూత । గుణము కుదిరెడి బోధ జేసెను ♦ జనన మరణము లేనిదై భవ । మనయమును గనుగొనుము తల్లి॥ అమ్మా

5. రాగం, ఫీలు—ఆదితాళం.

1. సుందరచిన్నది । బందరునున్నది । అందరికందదు వినరా ♦ పొందుగ పెద్దవీధి । నందున వెలసియా । నందముతోనుండేనురా ॥ సుంద ॥

2. ఫలాఫలములకు । మూలదేవిదై । కలకాలమునుండు నురా ♦ లీలాగాను జగ । మేలు వాణి మా। పాల దేవిగ నుండెనురా॥ సుంద ॥

3. మోసము దిద్దెడి । రోష గాండ్లనెల్ల । మోసపుచ్చెన న్నదిరా ♦ దాసజనుల ని । మేషమైన యెడ । బాసియుండ నన్నదిరా ॥ సుంద॥

4. రవ్వలమేలిమి । మువ్వల హారము । రవ్వజేయుచుం డెనురా ♦ నవ్వునాపలే । మెవ్వరమైనను । వహ్వాయే మిజెప్పదురా॥ సుంద॥

5. అజమరేలర । మొరాలించె స । ద్గురుదేవిదైయుం

డెనురా ♦ దురితాత్ములను । దరిజేర్చకను । ఘోరనరక మొసగునురా॥ సుంద॥

6. ఖ్యాతిగ రంగావధూత సుతునిపై । ప్రీతి జూపుచుండె నురా ♦ మాతామహేశ్వరి । జ్యోతీ స్వరూపిణి । నీతిదెల్పుచుండెనురా॥ సుంద॥

---

6. రాగం, పాదనామక్రియ—ఆదితాళం.

1. ఎందు బోదునే । ఆనందరూపిణి, నే । నెందుబోదునే ♦ఎందుబోదునా । యందు ప్రేమలే । దిందుముఖచందమ్మ జననీ॥ ఎందు॥

2. నమ్మి నాడనే, ఓ ।యమ్మాచేకొమ్మా । నెరనమ్మినాడనే ♦నమ్మినాడనో । యమ్మనన్నుచే । కొమ్మ వరముల। నిమ్ము వేగమె॥ ఎందు॥

3. నందనుండ నే ధర । బందరుపురనివాసి । నందనుండ నే ♦ నందనుండయే । సందుజూపెదవు । వందనంబు భవబంధవిమోచని॥ ఎందు॥

4. ఆదరించవే నీ । పాదసేవకుడ న । న్నాదరించవే♦ ఆదరించు నీ । పాదసేవకుడ । మోదముతోడను । వేద పురాణి ॥ ఎందు॥

5. దాసునై తినే । భాసురంబుగ రంగ । దాసునై తినే
దాసునై తినను । కాచిబ్రోవుము । దోసిలొగ్గితిని ।
మోసమేమికను॥ ఎందు॥

---

7. రాగం, యదుకుల కాంభోజి—ఆదితాళం.

జనులారా జనులారా । మా। జనని చందమ్మను। గని
రామిరెచనైన॥జను॥

1. తెల్లని చీరగట్టి । నల్లని రవిక దొడగి
చల్లని కృప వెద । జల్లెడి మాతల్లి॥ జను॥

2. ఒంటి కాసు నల్ల పూసల్ । కంఠమున తాలిబొట్టు
జంట బాయక భక్తుల । నంటి బ్రోచెడి తల్లి॥ జను॥

3. నిగ నిగ లాడెడు । నీలవర్ణపుచాయ
అగణితముగ । సుగుణము లొందిన తల్లి॥ జను॥

4. కాళ్లకు కడియాలు । వ్రేళ్లకు వెండి మట్టెల్
నీళ్లభావి యొద్దైన । నిలచుండుటెరుగదు॥ జను॥

5. దాసురంగయ్యసుతుని । బాసి యీభువిలోన
ఆశ లెల్లనుగోసి । వాసి కెక్కిన తల్లి॥ జను॥

---

8. రాగం, నాదనామక్రియ—ఆదితాళం.

1. పోదాము రావే జీవీ । మన । కాధారుడగు శ్రీగురు ।
పాదములదగ్గరికి॥ పోదా॥

2. ఈధరణిలోదరి । లేదని తెలుసుక
శోధన జేసి మోహా । బాధలెల్లను విడచి॥ పోదా॥

3. ఏమిలేదని నమ్ము । కామాది గుణముల
బాముల బడనేల । తామసముల నడచి॥ పోదా॥

4. ముచ్చట నొందెదవు । మచ్చరముల చేత
హెచ్చరికతోడ । నిచ్చట నిల్వబోవు॥ పోదా॥

5. అన్యగుణమునిన్ను । భిన్నము జేయుగాన
శూన్యము జేసి బహు । నాణ్యపదవి నొంద॥ పోదా॥

6. మనవారు మన మనె । మమతలలోబడి
అనునైన తరినివిడి ।అన్యాయ మొందనేల॥ పోదా॥

7. కలకాల మీ కామా । దులకు దగుల్వడి
వెలువడ లేక జన్మ । వేదనల నొందెదవు॥ పోదా॥

8. రానుయోనులనుండి । పోను దేహమువిడి
కానుమ యింక నైన । మానవజన్మమును॥ పోదా॥

9. వాసిగ తలారి వారి । వంశ మందున రంగ
దాసుని మాటలు । మోక్షపు బాటలు॥ పోదా॥

9

. రాగం, ఫీలు—ఆదితాళం. (డోరామాదిరి)

1. గురుపాదంబులె । పరిపూర్ణంబని । గురితోనమ్మును సుజ్ఞాని ♦ చిరకాలంబును । నరకము నొందును । పరిపరి విధముల నజ్ఞాని॥

2. అతీత మార్గం । బచలంబేయని । యాత్మదలంచును సుజ్ఞాని ♦ మతి నిలుపక నీ । క్షితిమోహంబుల । హాతమైపోవును అజ్ఞాని॥

3. కాలహరణమును । జేయకతా దు । ష్కాలిలో జేరడు సుజ్ఞాని ♦ పాలుమాలి సంసార । జాలమున । గోలలచే జెడు నజ్ఞాని॥

4. వాసిగ ధర రంగ । దాసుని భావము । పలుమరు తరచును సుజ్ఞాని ♦ లేశమైన వి । చారణ సేయక । మోసము జెందును అజ్ఞాని॥

10. రాగం, నాదనామక్రియ— ఆదితాళం.

వందనంబొనరింతు చేకొనుడీ । భువినందరికినే॥ వంద॥

1. వందనంబొనరింతు చేకొను । డెందరోమహానుభావులు ♦ రంధ్రవిడి అద్వైత బ్రహ్మ । నందమున దేలాడుచుందురు॥ వంద॥

2. గాఢమైయతిగోప్యమైతగు । జాడగను గోనిరూఢి విడు
వక ♦ మూడు కాల్వలు దాటి నిశ్చల । వేడుకను గని
వెలయువారికి॥ వంద॥

3. మోదఖేదము లేని యార్యులు । భేదమెరుగని సాధు
మూర్తులు ♦ వేదవేద్యులైన వారి । పాదపద్మము
లాత్మ దలచుచు॥ వంద॥

4. లింగమును దిగ మ్రింగి నార్గురు । దొంగలను మృతి
నొంద జేతురు ♦ సంగరహితము నెరుగు పూర్ణుల ।
కొంగి సేవలు జేయు వాడను॥ వంద॥

5. కుళ్లు నంటని దివ్యపురుషులు । కల్లు ద్రావిన పగిదినుం
డురు ♦ యెల్లరిని సమప్రియమున తమ । యుల్లము
నభావించు వారికి॥ వంద॥

6. లోకాతీతులధిక నిత్యులు వి । వేకమున సర్వము
నుమరతురు ♦ రాకపోకలు రెంటి నడుమను । యేక
ముగ నుండేటి వారికి॥ వంద॥

7. వాసిగానేలైన బందరు । ప్రాతరామన పేట లోన ♦
భాసురంబుగ వెలసి రంగ । దాసునై నేనెల్ల వారికి॥
వంద॥

11. రాగం — ఫీలు — ఆదితాళం.

1. క్షణ భంగురంబగు । దేహమునమ్మక । సంచరించుట
నీవు । సరియగునా ♦ ఘణఘణమను నిప్పు । లను బెట్టి
మాడ్తురెకన లేకయుంటివె । ఓమానసా॥క్షణ॥

2. గురునాజ్ఞమీరుచు । గుణము కుదురు లేక । శునక
బుద్ధిలోనుండ । సరియగునా ♦ మరణము నొందిన
యరని మేషములోనే । పరుల పాలగుదువె । ఓమా
నసా ॥ క్షణ॥

3. గంగతుంగ భద్ర కాశికావేరికి । ఘనమనిబోయిన
సరియగునా ♦ మంగళ పదవిని మదిలోనెగన వలె ।
మాయను దెలియవె। ఓమానసా॥ క్షణ॥

4. ఫష్టున యింగ్లీషు ప్యాసు జేసి సం । తుష్టిలోనుండిన
సరియగునా ♦ యిష్టముతో పరకష్టము సేయక । భ్రి
ష్టయ్యి పొయ్యేవు ఓమానసా ॥క్షణ॥

5. కాసులుపట్టెడ నాను గోధుమపూసల్ । వేసుకతిరిగి
నసరియగునా ♦ భాసురముగ లౌక్య వేషములన్నియు।
నాశనమని దెలియవే మానసా॥ క్షణ॥

6. రంగు రంగుల్ గల అంగీలు వేసుక ।పొంగుచు దిరిగి

నసరియగునా • రంగావధూతవై భంగములేనితె ।
రంగు నెరుంగవె ఓమానసా॥ తూణ॥

12. రాగం—ఫీలు- ఆదితాళం.

1. దేవ మార్గము దెలసిన మహానుభావులు। జన్మమునకు రారుగా । మరల పోరుగా॥ దేవ॥

2. సంశయముడిగిన సద్గురు బోధవిన్న ।మీాద మోక్షమున్నదీ అగుపడుచున్నదీ॥ దేవ॥

3. కానరాని దానిగను వారి కను।మానములు దీరునూ । దారికి జేరునూ॥ దేవ॥

4. కామక్రోధలోభ మోహామదాది గుణముల । క డకుజిమ్మిన గల్గు నూ । కర్మము తొలగునూ ॥ దేవ॥

5. సర్వముతానని దెలసిన పూర్ణభావము। లోనగంతులు వేతురు । నిజమును జూతురు ॥ దేవ॥

6. జాడ నెరుగక జడలు బెంచిన । జన్మరహితంబగునా। తిరుగుటతగునా॥ దేవ॥

7. ధారుణిన్ తలారి రంగ। దాసు దెల్పిన వాక్యముల్ । యిహపర సౌఖ్యముల్ ॥ దేవ॥

13. రాగం, పీలు—ఆదితాళం.

1. మూడుగుణములను । రూఢిగ విడిచిన । వాడేపూర్ణు
డు దేవా ♦ పాడుభ్రాంతులను । కూడియున్నయీ ।
గాడిద యెరుగదు త్రోవ॥ మూడు॥

2. కుక్క పంది యేనుగులను మ్రింగిన । చిక్కురహిత
మో దేవా ♦ ఎక్కడ జూచిన నిక్కముగను తా । నొ
క్కడె గనబడు త్రోవ॥ మూడు॥

3. దేశకాల పాత్రల యందెన్నడు ।ఆశయుంచడో దేవా
నాశనమగు యీ వేషములను భువి । రోసియున్న
యెడ త్రోవ॥ మూడు॥

4. బాగోగులని యెడి । రాగ ద్వేషముల । సేగినొంచ
డో దేవా ♦ వేగసర్వపరి । త్యాగమందుగల । భోగ
మరసి నెడ త్రోవ॥ మూడు॥

5. బాలోన్మత్త పిశాచరీతిగా । లీలసల్పునో దేవా ♦ పీల
హర్షమును । నేల గొట్టిభువి । కూలబడని యెడత్రో
వ ॥మూడు॥

6. ముదముతోడ సద్గురు వరు కృపచే । గన్నభావమిది
దేవా ♦ పదిలముగా రంగావ ధూతకిల । భాగ్యమొ
సగె నీత్రోవ॥ మూడు॥

14. రాగం, ఫరజ్ — ఆదితాళం

దాతారె సద్గురు దెలియ, యిహపర॥ దాతా॥

1. అందుట దుర్లభ మందరికిని యది। యెందుజూచిన
ను। సందు లేకున్నయది॥ దాతా॥

2. ఘాతసేయు కిరాతకు లతిశయ। ర్హోతగ జూతురు
నీతివంతులను॥ దాతా॥

3. మనసులోనున్నది మనసె యెరుగునది। కనుమనియ
న్నది। కనబడకున్నది॥ దాతా॥

4. వాసిగ భువిలో వరరంగయ్యకు। భాసురముగ నదివ
శమై యున్నది॥ దాతా॥

15. రాగం, నాదనామక్రియ — ఆదితాళం.

1. ఏమిజెప్పుదు యేమిజూపుదు। యెండమావై యున్నది
చెండి వేయగ వలయు నెరుకను। నిండిబయలోక యున్నది॥

2. తాను తాను యేకమైన। తావుగానేయున్నది।
నేనునీవు లేని వలెనే। గానబడుచున్నది॥ ఏమి॥

3. ఆదిమధ్యాంతములు లేక। అంతట తానున్నది
శోధజేసి జూచుకొన్న। చోద్యమవుచునున్నది॥ ఏమి॥

4. జపతపములు కానిది యది | జాతిభేదము లేనిది
చపలచిత్తులకెందునిజముగ | శక్యముగాకున్నది॥ఏమి॥

5. పుట్టుచావులేమిలేక | దిట్టముగ తానున్నది
గట్టుపల్లమేమిలేక | ఘనతగలిగియున్నది॥ఏమి॥

6. హరిహరాదులకైనగాని | అలవిగాని దయ్యది
శరణాగతులారి సంగ | దాసుకను భవమైనది॥ ఏమి॥

16. రాగం, ఫరజ్—ఆదితాళం.

భయమెందుకే మానసా, మానస, మనసా,భయ
మెందుకే మానసా, సద్గురుడుండ॥ భయ॥

1. భయము యెందు, కభయము లొసగును | నయము
గా యూ దయనుగోరి • స్వయము గానీవుండికమని |
ర్భయము నే జెందంగవలె॥ భయ॥

2. లేనియెరుక పోయెనని యను | మానము లేకుండజేసి
• దానిభావము దెల్పి తనయభి | మానముమాన్పిన
వెనుక॥ భయ॥

3. కొంచమైన | చంచలమును | నుంచకుండ దీసి వేసి
• మంచిదైన యచలమును బో | ధించిచెప్పుచున్న
వెనుక॥ భయ॥

4. సంశయముచే బడక దాని । వంశమును నాశనము జేసి ♦ హింసలెల్లను బాసి పరమ । హంసను గనుగొన్న వెనుక॥ భయ॥

5. యుక్తిచే కలిమాయ దేహ । సక్తిని విడనాడితుదకు ♦ రక్తిగా విశ్రాంతిగలయా । ముక్తిసతి బెండ్లాడు వెనుక॥ భయ॥

6. పట్టు విడుపు లేని బ్రహ్మ। చట్టువలెగదల కనిశము ♦ బట్టబయలై యున్నదాని । గుట్టును గను గొన్న వెనుక॥ భయ॥

7. ఎందుజూడ నఖండ పూర్ణము । సందులేని స్వానుభవమని ♦ బంధ మోక్షము వీడి పరమా । నందమును గను గొన్న వెనుక॥ భయ॥

8. భేదరాహిత్యంబు నొంది । బోధరూపకమైన దెటిగి ♦ నాద బిందుకళాతీత । వీధిని గనుగొన్న వెనుక॥ భయ॥

9. నామరూప క్రియయు సర్వ । మేమియును లేనట్టిస్థితి గని ♦ బాములను దెగవైచి తృప్తిచె । కామమును మరచిన వెనుక॥ భయ॥

10. సూటిగా నేకైన బాదరు । కోటపెద్దవీధి లోన ♦

వాటముగ రంగావధూతై । పాటిగావిలసిల్లు వెనుక॥
భయ॥

17. రాగం, సారోజి—ఆదితాళం.

ఆహా మానసా, మోహపాశమున, మోసపోయెదవు॥
ఆహా॥ దేహశాస్త్ర కులాభిరతిని విడు॥ ఆహా॥

1. దిక్కు లెల్లగురుడొక్క రీతిగ । పిక్కటిల్లుచున్నాడు।
ఎక్కడ వెదకిన వాడు । తిక్కదెలసుకొని జూడు
చిక్కుదీరుభువి । కొక్క రాయినలె । ధిక్కరించకి
ది । చక్కనిభావము॥ ఆహా॥

2. పంచభూతము లైదుగూడి పా్రి । పంచమాయెనిది
వినుమా । మంచిచెడ్డ గనుగొనుమా । యెంచనేమి
లేదనుమా • కొంచమైన యూ । హించిచూడవతి ।
చంచలంబు బా । ధించనేద్చెదవు॥ ఆహా॥

3. ఊరుపేరులే నమితదుఃఖమును । చేరదలతువదియేల।
దారితప్పినెడగోల । వూరక చెడెదవుమేల • క్రూర
మైనగతి దూరినెడల ని । ష్కారణంబుగ । నారడి
పొందెద॥ వాహా॥

4. పాపపుణ్యముల ప్రాపుగోరచి । ద్రూపమె సత్యము గాదు । తెరవేపునెరగినెడవాడు । పరితాపమొందఁ పనిలేదు ♦ రేపుమాపు స్వప్నోపదేశముల । దాపు కేగయమ । కూపమెరుంగుము॥ ఆహా॥

5. నిన్ను నీవుగనకున్న సంగతిని। యెన్నదలచవే మీఁద। వెన్నెల నొసగెడిజాడ । తిన్నగనుండవె మూఢ ♦ యెన్నోజన్మములు యున్నవందురిటు । కన్ను తెరచి గను । మన్నియు బాయును॥ ఆహా॥

6. కుక్కచందముగ నిక్కమెరింగియు । కక్కసవస్తుః కీవు । మక్కువ గొనుచున్నావు । చొక్కియుంట గనలేవు ♦ ప్రక్కనె యున్నవి వెక్కవలలునిను । గ్రక్కున పట్టుక్రమొక్కిన విడువవు॥ ఆహా॥

7. ధరణిలోన రంగదాసు బోధలకు । తిరుగులేదనుచు నమ్ము । సరగున దెలుసుకొమ్ము। తరుగని భాగ్యమును మ్మా ♦ పరబ్రహ్మ వేత్తలయినవారల । మరుగు జేరి యతి మురిపమెరుంగుము॥ ఆహా॥

18. రాగం, నాదనామక్రియ—ఆదితాళం.

జగముండేదనృతమెరు, కెండమావురా। యెరుకెండమావురా.

1. బాసెడి స్వప్నమున । కాశపడినయెడ । లేశమైనను
శుద్ధభాసమున్న దే॥ జగ॥

2. జ్ఞానమజ్ఞానము । లేనియచలమున । మానాభిమాన
ముల । మేనువిడువరా॥ జగ॥

3. ద్వంద్వరహిత యా । నందమునెఱిగిన । యెందుజూచి
నబయ । లందేయుండురా॥ జగ॥

4 నిశ్చయముగనిది । హెచ్చరికగునది । గచ్చపొదను
జూచి। జొచ్చ శ్రేయమా॥ జగ॥

5. భావాతీతమైన । తోవనుగనునెడ । నీవేసర్వమన్య
మేమియులేదురా॥ జగ॥

6. భాండజలముల యం । దుండుభాస్కరరీతి । నుండేటి
భ్రాంతులను । చెండివేయరా॥ జగ॥

7. ధరణి బందరుకోట। పురివద్దవీధిలో।వరసత్య చంద్రమ్మ
అరయబ్రహ్మరా॥ జగ॥

19. రాగం, నాశోజ - ఆదితాళం.

ఆనందసాగరమునదే । లాడుదామురండీ
తానందేతానైన । తాతక్కనన్యంబె॥ ఆనం॥

1. ద్వయదోష గుణరహి , తద్వయిుతమండీ ।
భయమెందుబడరందు। బాగందుబరసందు॥ ఆన ॥

2. భావాభావములరెంటి । కావలుందండీ
భావమొ యభావమొ। భావాభావములు లేవు॥ ఆనం॥

3. అందిందు నెంద్రైన । యుందిచూడండీ
అందిందునిందందు । సందెందు లేదందు॥ ఆనం॥

4. వాసిగరంగావధూత । జేసినబోధ లెల్ల
నాశరహితమహా । ల్లాసమమచువిని॥ ఆనం॥

20. రాగం, ఫీలు—ఆదితాళం.

1. వాదమాషే సాధులారా । వాదమాడకండీ ।
మీా, పాదసేవకుడగురు। బోధవినుడీ॥ వాద॥

2. ఆకాశంబే బయులందురు । ఆకాశమూగాదండీ,
ఆకాశమున జడత్వమున్నది।అగుపడుచున్నదండీ॥ వాద॥

3. మిధ్యాప్రపంచకమనిరి । బ్రహ్మసత్యమా
అధ్యారో పావవాదము । మిథ్యకున్నదా॥ వాద॥

4. విపరీతమెంగురు కృపగోరితిముని । నెపము లెన్నకండీ,
చపల మూడుగని యుపదేశంబులు। చెడిపోవుటకండీ॥
వాద॥

5. ధరణిలోన రంగావధూత । మొరలువినండీ।
పరమభక్తవరులజేరి । తెరవుగానండీ॥ వాద॥

21. రాగం, వాదవామక్రియ—ఆదితాళం.

ఏమిలేనిదనెరుగ లేరయ్యా । సోమరులతీత॥ మేమి॥

1. యేమిలేనిదనెరుగలేరు । తామసాత్ములైనవారు॥
పామరత్వము వీడిసద్గురు । స్వామిబోధప్రేమతోవిని॥
ఏమి॥

2. ఉండిలేనట్లుండి నిఖిలము । నుండద్వితీయము నుండ
గాంచి ॥ ఖండఖండమైన యట్టి య । ఖండపదవి
రెండుగానిది॥ ఏమి॥

3. కాగడానుచేతబూని । వేగచీకటి రమ్మయనుచు॥
బాగుగా బిలచినగాని, సాగివచ్చునె త్యాగమొంది
ఏమి॥

4. గొడ్డలిచే నడవినంత । గొట్టిపారవైచువెనుక,
చెడ్డవైన మృగములుండ । అడ్డులేక యొద్దునబడు॥
ఏమి॥

5. మాయమాయమాయయనుచునె । బాయక సంసార

మందు ♦ హేయమైన మడ్డిలోబడి। హాయిగానుండు టనుమరచి॥ ఏమి॥

6. వెన్నయందే కాచనేయి । యున్నరీతితన్నుదాను ♦ గన్నయెడల గమ్యపదవి । యున్నదితానున్నచోట॥ ఏమి॥

7. చూడగలడే గుఱ్ఱిడ్డిమనుజు । డేడనైన నద్దమందు । రూఢిగా తనసుందరతను । వేడుకతోఁగూడుకొని॥ఏమి॥

8. వాసిగ తలారివారి । వంశమందున రంగదాసు ♦ సంశయంబును లేని నిశ్చల । హంశమెరుగ జేయుచుండగ॥ ఏమి॥

22. రాగం, నాదనామక్రియ—ఆదితాళం.

అందదు గదా, నిజమేదో । అందరికిని యనుభవమున, కందదు గదా, నిజమేదో॥

1. అచలమార్గమని । యార్యులు నుడువగ । అందున కొందరు గురూపదేశం ♦ బందుచు యాగురు శిష్యులిరువురు । అచలురమనుకొని । యానందించిన॥అంద॥

2. పరిపూర్ణంబట । యెరుక లేనిదట । యెరిగించెడిస । ద్గురుడు కలండట ♦ యెరుక లేని యా పరిపూర్ణంబు

ను । యెరిగించెదమని । యెట్లనెదరో భువి॥ అంద॥

3. ఏను నీవు యనె భావము యెరుకని । యెంచిరిగద ప్రాపంచము లేదని ♦ నేను నీవు లేనిదె గురుశిష్యుల నియమమేదయా నేమియు లేనిది॥ అంద॥

4. బయలు బయలనుచు బల్కగ నేటికి । భయరహిత మైన దేనిర్భయలది ♦ నయముగ యాబయతే బ్రహ్మం బని । నమ్మిన గోప్యము నంతటనున్నది॥ అంద॥

5. తన్ను దెల్పువాడే సద్గురుడని । పిన్నలుపెద్దలు నెన్ను చునుండిరి ♦ తనుదా నెరిగినతానే లేడే । యున్న దెచట యా యుపదేశంబులు॥ అంద॥

6. రెండుమూడు నాల్గనాలుబెట్టిన । దండిగ్రంథములు వచ్చునువాటిని ♦ నిండమక్కువను చేతబూని య । ఖండులమని తా మెగురుచు దిరిగిన॥ అంద॥

7. విగ్రహాపుష్టినె వేద్యనష్టియని । అగ్రగణ్యు లాచార్యు లన్నరీతిగ ♦ ప్రజ్ఞజెప్పెదరు సుజ్ఞానులమని । శీఘ్ర ముగను నత్యుగ్రత జెందుచు॥ అంద॥

8. కాలుజూడ గడపదాటకుండిన । మాటలు కోటలు దాటినపగిదిగ ♦ చాలగ నచలము కీలకమెరిగిన । శీలుడు లేడని దూలనాడినను॥ అంద॥

9. జన్మంబెత్తిన అన్వయమవనిలో । తన్మయ తారతమ్య
ము గనుగొని ♦ నిర్మలాత్మతో నిలచి యుండుటకు ।
కర్మసూత్రమే కారణమందురు॥ అంద॥

10. ఉన్నస్థితులను తిన్నగనందరు । యెన్నడి యెరుకను
అన్నలారయిల ♦ దున్నయీనెనన దూడనుగట్టుడి ।
యన్నచందముగ నున్నదిచూడగ॥ అంద॥

11. పదియిరువది రూకలు వశపరచెడి । అధిక ధనముగల
అప్పులైనయెడ ♦ ముదమునయెరుకను మునువిడిపింతు
రు । పిదపపూర్ణమును ప్రియమునజూపిన॥ అంద॥

12. గుణరహితమె బహుగుహ్యంబై నది । జననమరణములు
జెందని జాగ్రత ♦ తనలోతానై తరచిజూడవలె ।
అనుమానముచే నటునిటుబోయిన॥ అంద॥

13. ధరణిలో సద్గురు సత్యవాణి చం । దమ్ము స్మరణనిరత
మును జేయుచును ♦ పరగతలారి రంగదాసునని కీర్త
న బాడిన కీర్తికొరకెగా॥ అంద॥

23. రాగం, నాదనామక్రియ - ఆదితాళం.

ఆనందమే మానసా బ్ర । హ్మానందమేమానసా॥

1. ఎంతతరచినను । అంతము దొరకదు । సంతకూట మిది చెంతనె యున్నది । వింతగ గురుశిష్యాంతరంగ మున । అంతయు శూన్యము । భ్రాంతియె మూల ము॥ ఆనం॥

2. అనవినరానిది । మనమునన్నది । గనునెడవారికె ఘన మగు, సన్యులు । పనిబడితనకడ పాదము లొత్తిన। మనవిని జూపెద మనుటది ధర్మమే॥ ఆనం॥

3. వట్టిది సర్వము । వట్టిదనుటయును । వట్టిది, భావము వట్టిది వట్టిది । యిట్టిదట్టిదన దిట్టపడదు క్రియ । వట్టి దో, ఘట్టిదో యెట్టిదో తెలియదు॥ ఆనం॥

4. కొద్ది గొప్పయనె । రద్ది లేదనుభవ । సిద్ధము దీనిని సిద్ధులుగను గొని, ముద్దుగ వృత్తిని వ్యర్థమనుచు విడి। వర్ధిల్లుదురట సార్థకమున బడి॥ ఆనం॥

5. ముదముతో శ్రీగురు । ముఖ్యశిష్యులకు । చెదరదె న్నటికి అదుగో పూర్ణము । పదిల మెరుగు మని సద యులుగను మను । టదియును నెరుకే । హృదయము శూన్యము॥ ఆనం॥

6. మోదము తోడను సాధులు రూఢిగ । ఆదిని షోడశ మావల సత్యము । ద్వాదశ మంత్రము వేదన లేని ది । భేదరహితమనె । బోధయు మాయయె॥ ఆనం॥

7. గోచర మంత్రయు గోలిని బడు నది । గోచర మేదో
యగోచర మెట్టిదో । యోచన పరులకు దోచును
సర్వము । దోచియు దోచని బూచిగ నుందురు॥
ఆనం॥

8. పంచముద్ర యోగముల నన్నిటిని । మించిన గోప్య
ము చంచల రహితము । కొంచ మైన కొఱయుంచ
దు పూర్ణము । వంచన బడదది యెంచి చూచుటకు
॥ఆనం॥

9. రెప్పపాటులో చప్పున దేలును । తెప్ప చందమున
చెప్పను వీలా । యెప్పుడు తనలో నొప్పగ తానై ।
నిప్పును బోలిన నిర్మల యోగ్యత॥ ఆనం॥

10. తీరుగ జయమును గోరినవారై । ధారుణి వెతసంసా
రమునందే । దూరియుందురట, కోరిక లేకను । ధీరు
లుకలవర మూరకె గొందురా॥ ఆనం॥

11. నీలివార్తకలకాలము మాయా । జాలమువృత్తి
చెవాలలాడు నట । కీలెడబాయను వీలులేదురా ।
మూలము గనుబడదేలాగ్గైనో॥ ఆనం॥

12. చిల్లరగతులను, నొల్లని వారల । కల్లరి శూన్యము మొ
ల్లెడ సతతము । తెల్లముగను గొని మెల్లన ప్రకృతి ।
కల్లిడి నిర్మల యుల్లము నెఱి గద॥ ఆనం॥

13. రెండను మమత చే । యుండగ యులసట । చెండినని
త్యాను పండుగగలదని । దండి వారు దాని అండను
జేరుక । పండు వెన్నెలటు నిండియుందురట॥ ఆనం॥

14. సంగదాస వర సంగతి నెఱిగిన । భంగము లేని తెరం
గు నెరింగియు । మంగళ పదవిని । మది లోగన్గొని ।
సంగ రహితులై పొంగుచు నుందురు॥ ఆనం॥

24. రాగం, మారువ—ఆదితాళం.

దుమ, దుమ, దుమ, దుమ, దుమ, దుమ్మా । దుమ,
దుమ, దుమ, దుమ, దుమ, దుమ్మా॥

1. పుట్టదు గిట్టదు దుమ దుమ్మా । కొట్టదు తిట్టదు దుమ
దుమ్మా । గుట్టు తెలిసితే దుమ దుమ్మా । బట్టబయ
లయా, దుమ దుమ్మా॥ దుమ॥

2. భ్రాంతులు లేనిది దుమ దుమ్మా । బ్రహ్మంబను నది
దుమ దుమ్మా । అంతట నున్నది దుమ దుమ్మా । అచ
లంబే యీ దుమ దుమ్మా॥ దుమ॥

3. రేపును మాపును దుమ దుమ్మా । రూపము లేనిది
దుమ దుమ్మా । చూపుల కందదు దుమ దుమ్మా ।
సూధి మోహనిది దుమ దుమ్మా॥ దుమ॥

4. వాసిగ శ్రీగురు డుమ డుమ్మా । వరసత్య చందమ్మ
డుమ డుమ్మా । దాను రంగయ్యకు డుమ డుమ్మా ।
ధైర్యమై యున్నది డుమ డుమ్మా॥ డుమ॥

గురుశిష్యసంవాదము.

25. రాగం, ఫీలు—ఆదితాళం.

1. సూదిమోపసందు లేని । సూటు దెల్పుమగురువరా •
సాటిలేనిది యచల మనియెడి । సంజ్ఞ దెలియర
శిష్యుడా॥

2. సాటిలేని దనగ నెట్టిదో । తేటపరచుము గురువరా •
తేటపరచెద నిశ్చలంబిది । నాటి యుండర శిష్యుడా॥

3. నాటి యుండిన నందుగల్గెడి । నధికమేమిటి గురువరా
• బూటకము నిక దాటి నావల । చోటు జూతువు
శిష్యుడా॥

4. దాటి పోవను బూటకంబును । బాటయేదయ గురు
వరా• వాటముగ నీ రాగ ద్వేషము । మీాటియుండర
శిష్యుడా॥

5. రాగద్వేషము లున్న యెడ భువి । సేగియేమింటి గురు

వరా ♦ త్యాగమును గలిగింప నీయక । బాగుసేయువు.
శిష్యుడా॥

6. బాగునోగను రాగ ద్వేషము । బాగదేమిటి గురువ
రా ♦ బాగునోగులు గాని పదవిని । బాగెయంటిర
శిష్యుడా॥

7. జరయు మృతియును । జెందు జన్మమి దెందు చేతను
గురువరా ♦ కర్మ చేతను గల్గుచున్నది । కారణంబిది
శిష్యుడా॥

8. కర్మరాకకు హేతువైన । మర్మమేమిటిగురువరా ♦
కర్మరాకకు జన్మహేతువు । జన్మరాకకు కర్మరా॥

9. జన్మకర్మల రాకమూలము । చెప్పుమయ్యాగురువరా♦
జన్మకర్మల మూలమిదియని । జెప్పజాలనుశిష్యుడా॥

10. చెప్పజాలని హేతువేమొ । చెప్పుమయ్యాగురువరా♦
తిప్పలనుగల్పించుపశ్నర । మెప్పుగాదురశిష్యుడా॥

11. కన్నుమూసితె గానబడదీ । మిన్నుయేమిటిగురువరా♦
యున్నదని భ్రమజెందుచున్న । యొరుకయిదియొర
శిష్యుడా॥

12. ఎవనిచే నిర్మింపబడ్డది । యెరుకబ్రహ్మము గురువరా ♦
యెవనిచే గాదెండమావుల । నీరువంటిదిశిష్యుడా॥

13. నేనునీవని భేదమేర్పడె । నెందుచేతను గురువరా♦
యెరుకచే నేర్పడెనుభేదము। యెరిగి విడువరశిష్యుడా॥

14. నేనునేనని యహాము జెందెడి । నేనెవండను గురువరా♦
నీవెబ్రహ్మము నీవెయంతయు। నిండియుంటివిశిష్యుడా॥

15. బ్రహ్మనేనని నమ్మదేహం। ద్రియములున్నవిగురువరా♦
బ్రహ్మ నీవింద్రియములనుకొని । భ్రమలుగొంటివి
శిష్యుడా॥

16. యెన్నడిది లేదనుచు దెలియను । యెరుగజేయుము గు
రువరా ♦ నిన్నునీవు దెలిసికొనునెడ । నిలకడుండును
శిష్యుడా॥

17. నన్ను దెలిపె నాధులీరని । నమ్మియుంటిని గురువరా♦
తిన్నగా వెలుగుచు బయలై। యున్నదదిగో చూడరా॥

18. ప్రియముతో మీదయనుబడసి । నయము దెలిసితి గు
రువరా ♦ నయము దెలిపినందుకు నా । కేమియిత్తువు
శిష్యుడా॥

19. అంతమీా కర్పించుటకు నే । నెంతవాడను గురువరా♦
అంతయనగా నేమిటినీ । తనవుదక్షిణయివ్వరా॥

20. తనువుదక్షిణ యిచ్చితిని మీా।యనుమతినిశ్రీగురువరా।
యిచ్చినట్టి తనవుపైన । యిచ్ఛగలిగినద్రోహిరా॥

21. వసుధలో చందమ్మమాతకు।అచలమందెను గురువరా।
మచిలిబందరులోన రంగ । దాసువశమిదిశిష్యుడా॥

మంగళహారతి.

కీర్తన—రాగం—నాదనామక్రియ—ఆదితాళం.

జయజయ హారతోయమ్మా-బిన్న-దయనేలు సత్యచందమ్మా

1. వీసమైనగాని ♦ వాసిని గనరాని।
దూషణ భూషణ ♦ రోసి యుండినతల్లి ॥జయ॥

2. పరాకుసేయక ♦ దురాభి మానము।
బిరానవిడికడ ♦ తేరిన మాతల్లి ॥జయ॥

3. కోపాతి శయముల ♦ నోపక సంసార।
కూపముపై భ్రాంతి ♦ నేపణచిన తల్లి ॥జయ॥

4. శ్రేయమని గురు శిష్య ♦ న్యాయమున నాట్యమాడి।
బాయక పరలోకసుఖమును ♦ మాయను దాటిన తల్లి॥జ

5. సరిలేని ఆర్యస ♦ మాజములందున
విరివిని గనినతి ♦ మరుగునొందిన తల్లి ॥జయ॥

6. నదురు బెదురులేని ♦ కుదురును గనుగొని।
చెదరక ముదమును ♦ పదిలపరచినతల్లి! ॥జయ॥

7. ధరణి బందరు కోట ♦ పుర పెద్ద వీధిలో।
పరమాత్మ యనబడె ♦ బిరుదు నొందిన తల్లి ॥జయ॥

శ్రీరంగావధూతలవారి జ్ఞానబోధ.

I. నరకము, స్వర్గము, మోక్షములను గూర్చి.

-:o:-

లోకంబను పట్టణమున అవివేక మనెడి మహారాజు గారు కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యములను ఆరుగురు బంట్లు కలవారుగా నుండిరి. ఈ పట్టణంబున నుండు ప్రతి వారును యీ పట్నాధిపతి విలాసము చొప్పున విహరింతురు. ఈ ఆరుగురి బంట్లలో యేబంటును విడిచినను తమ నటన క్రమముగా నెరవేర్చుకొన వీలు యినుమంతయిన నుండదు. కాబట్టి యెంతటి వారుగానుండినను యీ యారుగురి బంట్ల ననుసరించియే నడు వవలయును. లేనియెడ వీరి కాల మీ పట్నమందున్నంత వఱకు నిక నేలాగునను గడువదు. ఈ పట్నమందుండువారిస్థితి, దీపమును జూచి ఫలమని భ్రమసి నందు పడిచచ్చెడి పురుగుల పగిదిగానుండును. ఈ పట్నమందుండు వారే అధములు.

(1) కామము:— అనగా ప్రపంచ మందు గల విషయము లప్రత్యక్ష గోచరంబున దోచు అనుభవములను జూచి, అది, ఇది, కావలెననెడి గుణము.

(2) క్రోధము:—అనగా కామగుణమున బయలు పఱచబడు విషయ జాలంబున అనుభవ మేదైన భిన్నంబు నొందుచుండి నగాని, నొందిన గాని, ఆసమయంబున రేగు తామసగుణము.

(3) లోభము:— అనగా కామగుణమున ప్రేమింపబూను విషయములలో నెద్దియైన బోవునేమో యనెడి పిరికి గుణము.

(4) మోహము:— అనగా కామయునికియందు గల విషయములయందు అనుభవతేజాను గాంచి ఆహా అది బాగుగనున్నది. ఇది బాగుగనున్నది యటంచు ఆశ్చర్యకరముగా వర్ణించు గుణము.

(5) మదము:— అనగా క్రిందుమీాదు నెరుగక అంధుని పగిది విచారిణ మఱచి అందరికన్న అధికుడనంచు విర్రవీగు గుణము.

(6) మాత్సర్యము:— అనగా నెదుట వారి గౌరవమును జూచి యోర్వలేక అనాదరణ సేయు గుణము.

ఇట్టి స్థితిగల యీా యారుగుణంబులు లోకంబనుపట్ట

ణంబున బంట్లని చెప్పంబడును. అవివేకమనగా అజ్ఞానము, ఇది యేనరకము.

లోకాను కూలంబను పట్టణంబు మఱియొకటి కలదు. వివేకమనెడి మహారాజు గారుండిరి. సత్యము, జ్ఞానము, ధర్మము, దయ, శాంతము, ఓర్పు, యను ఆరుగురు బంట్లుగలరు. పై నుదహరించిన రీతి గానే యీ పట్నములోనున్న ప్రతివారును ఈ పట్నాధి కారి వీలును దోచు బంట్లలో ఏబంటు లేక పోయినను సరియగు సంచారము సమకూడదు. కాబట్టి యీ పట్నమందున్నవారు యెట్టిఘనులుగానుండినను యీ యారుగురి సహాయము లేక కాలంబును గడుపుకొన వీలు లేదు. ఈపట్నమందున్న వారి స్థితి దీపమునుజూచి పండని భ్రమసి అందు బడిచచ్చెడి పురుగుల చందము గాక, దీపమునంబడు నెడ చచ్చెదమనెడి యెరుకగలిగి, అలయూ వెలుగున కానందించుచు సంచరించెడి పురుగులొందు ప్రాప్తికి ఆప్తులుగా నుందురు. ఈపట్నమందుండు వారే మధ్యములు.

(1) సత్యము:— అనగా కలయుండైనను అనృతమాడని గుణము.

(2) జ్ఞానము:— అనగా నేను ఎచ్చటనుండి యిచ్చటికివచ్చినాను. ఎందుకు వచ్చినాను. ఇచ్చటనుండి యెచ్చటికిపోయెదను. నేనెవరిని. ఇదియంతయునేమిటి? అనెడి యీ శుద్ధ విచారణగల గుణము.

(3) ధర్మము:— అనగా చీమ, దోమ, నల్లి, పేను, మున్నగు బ్రహ్మావరకు గల అనంతకోటి జీవరాసులకును శక్తి వంచనలేక యుపకారము సల్పెడి గుణము. ఇది మూడు విధ ములుగానున్నది. (1) ద్రవ్యముకలిగియున్న ద్రవ్యరూపేణ. (2) ద్రవ్యము లేనియెడ శరీర కష్టమురూపేణ. (3) శరీరము నందు బలము లేని వారయినయెడ, ధర్మముచేయువారిని జూచి సంతోషించినను ధర్మమే.

(4) దయ:—అనగా ప్రేమగాయుండుట. మనప్రాణము లను మనమేరీతిగా జూచుకొనుచున్నారమో ప్రపంచ మందు గల యెల్లప్రాణులను ఆతీరుగనే చూచుగుణము.

(5) శాంతము;— అనగా పగవారు వచ్చి పైబడి గొంతుక గోయుచున్నప్పటికి కోపించక నొకప్రక్కనే కోయుత తి రెండ ప్రక్కకూడ కోయుడీయటంచు సావకాశము గలు గజేసెడి గుణము.

(6) ఓర్పు:— అనగా కొండంతదుఃఖము వచ్చినప్పటికి కద లని గుణము. వివేకమనగా జ్ఞానము. ఇదియే స్వర్గము.

క్రియాశూన్యంబైన పురంబొండు గలదు. ఈ పట్న మందు రేడు నాస్తి, దూతలునూ నాస్తి. ఈపట్నమునందుండు ప్రతివారును యెవరికి వారే స్వతంత్రులయి యుందురు. ఇం దొకరి సహాయమున మరియొకరు నడువ బనిలేదు. అందఱూ

నొకటిగానే యుందురు. దేదీప్యమానంబగు హాయి స్వతస్సిద్ధంబుగా నిండి నిబిడీకృతంబై యుండును. అఖండితంబైన యీపట్నము యొక్క నివాసుల యనుభవమును హరిహర బ్రహ్మాదులుసైతము వర్ణింపజాలరు. ఈ పట్నమందుండు ప్రతివారును మణులవంటివారు. ఈ పట్నమును మీరిన పట్నము మరియొకటి లేదు. ఈ పట్నమందుండు వారే యుత్తములు. ఇదియే లోకాతీతము, అనగా మోక్షము.

II చూతవృక్షములను గూర్చి

ఒకయూరిలో ననేకమంది మనుజులుగలరు. వారందరు నైజముగా ఆకలియనునది యొకటి కలిగియున్నారు. ఆ యూరిలో రెండు మామిడిచెట్లుగలవు. అందొకచెట్టుఫలములు విషపూరితములైనవి. మరియొకదానిఫలములు మధుర రసపూరితములైనవి. విషపూరితములైన పండ్లుగల వృక్షము వెల్లడిగానున్నది. రెండవది మరుగుననున్నది. ఆయూరిలోగల మనుజులు పరంపరా విషపూరితములైన పండ్లను తినినవారెల్లరు తినడమందు యాశగలవారై యభివృద్ధినొందిన కొలది దుఃఖము ననుభవించుచు పాపులగుటకు కారణంబాయెను. ఆరీతిగానే మధురరసపూరితమైన పండ్లుదినినవారుతినడమందు

యాశగలవారై యభివృద్ధినొందిన కొలది సంతోషము కల వారగుచుండిరి. ఈ యూరునకు చూపుమేరను మీరిన యిం కొక యూరుకలదు. ఆ యూరున కేగిన ప్రతివారికిని నైజము గానుండు ఆకలి లేకపోవడమనెడి నైజము ప్రాప్తమగును. ఈ యూరునుండి వెడలి ఆయూరు చేరువరకు యీలోగానుండే దారిలో పైన చెప్పంబడిన రెండువిధము లైన ఫలవృక్షములలో యేదియును గానంబడదు. కాబట్టి ఆకలిని దీర్చుకొనుటకు యినుక రేణువంత యాధారమైనను దొరుకునాయన, దొరకదు. ఈప్రయాణమును చేయనెవరికైనా సాధ్యమగునాయన, సాధ్య ముకాదు. ఇది కష్టతరంబైన కార్యంబు. కార్యసిద్ధి కలిగెనేని కలుగులాభంబు నిరుపమానంబు. సాధ్యముకానటువంటి ఈ కార్యమును సాధించ బ్రహ్మాదులకే వశపడదని చెప్పవ చ్చును. ఎవరీకార్యమును జయింతురో వారే బ్రహ్మాదులకు మీరిన వారని నెంచవలెను. నిరాధారంబైన త్రోవ యియ్యది. అనగా అంతులేని యెడారి. దాటువారలే పురుషలక్షణ ప్రభావులు. ఈవిధముగానే లోకమందు నైజముగానుండెడి తాపత్రయములకు తాళనేరని మనుజులు కొందరు లోకము వెల్లడిగా కనబడడమునుబట్టి లోకవిషయములందు జొచ్చి, యావిషయములయొక్క యానందమును యనుభవించుటచే కలిగెడి సంకటమును మరచి, లోకవిషయానందము అతికష్ట ముపడకుండా త్వరగా దొరకడమే మేలనుకొని అందుబడి

అల్లాడువీరలే లోకులు. అనగా అవివేకులు. లోకానుకూలు రనగా వివేకులు. తమకుగలిగిన నైజపు తాపత్రయములను ఓర్పునజేర్చి, అనుకూలము మరుగుగానున్నప్పటికి దానినే గ్రహించి పుణ్యులగుదురు. లోకమునకు లోకానుకూలము నకు గమ్యమును మీరిన అతీతమొకటిగలదు. ఆయతీతమున లోకము లోకానుకూలము యీ రెండును లోకమని చెప్పం బడును. ఎట్లన:—ఇనుపసంకెళ్లుగలవాడొకడు, బంగారపు సం కెళ్లు కలవాడొకడు, ఏ సంకెళ్లు లేనివాడొకడు. ఇట్లుగా ముఫ్వు రు మనుజులు గలరు. వారిలో ఏసంకెళ్లు లేనివానియందు, బంగారపుసంకెళ్లుకలవాడుకూడా యినుపసంకెళ్లుకలవాని తో చేర్చబడురీతి, అనుభవరహితమైన అతీతంబు, లోకాను కూలము శుద్ధమైనప్పటికి మలినమైనటువంటి లోకముతో సమమేయగును. ఏసంకెళ్లు లేనివాడు సంకెళ్లువేయబడడ మందు యినుపసంకెళ్లు అయితేనేమి, బంగారపు సంకెళ్లు అయితేనేమి, యనుటకు యెట్లధికారముగలదో అట్లే అతీతము కర్మబంధముండడమందు శుద్ధమైతేనేమి, మలినమైతేనేమి, యనడమునకు యధికారముగలదు. బంగారు సంకెళ్లు వేయ బడినవాడు యినుపసంకెళ్లు వేయబడినవానికేగొప్పగాని, యే సంకెళ్లు లేనివానికి గొప్పవాడా? కాడనునట్లు శుద్ధమైన యను భవము మలినానుభవమునకే గొప్పగాని యే యనుభవము లేనిదానికి గొప్పకాదు. రాత్రియందే దీపమతీతముగాని పగ

లతీతమా? కాదు. ఎనరేని అతీతులగునెడ వారియందు తాప త్రయగుణము శూన్యమగును. లోకమందున్నంతవరకు యేదో యొక వ్యాప్తియుండు. తద్వారా యేదోయొకపనిగల్గు. లోకమందునైజముగానుండు యే వ్యాప్తియైనను అతీతమునకుపోతే గాని రహితముగాదు. కాబట్టి వ్యాప్తిగల ప్రతివారును వ్యాప్తి నిరసనమున హాయిగానుండుటకు అతీతులు గావలె. అతీతమునకు పోవుటకు హరిహరబ్రహ్మాదులును భయమొందుదురనుటకు సందేహములేదు. ఎందుచేత నన లోకమును విడచి అతీతమునకు పొయ్యే వఱకు మధ్య సావకాశమున మనసు యే వ్యాప్తికలదిగా తపించినప్పటికి ఆ వ్యాప్తి తపన చల్లార్చుకొనుటకు లేశమైనను వీలులేదు. మనోవ్యాప్తి ఆదినుండి యేదోయొకపనికల్గదై స్వప్నమందుకూడా సంచరించుచున్నది. అగుటంబట్టి లోకమును విడిచి అతీతమునకు పొయ్యేలోగా వుండే సావకాశమున యేపనియును లేక యూరకయుండడము యెంతకష్టమో యోచించుడీ? యీరెంటిమధ్యగల సావకాశమున సంభవించు కష్టము యెట్టివారినిగూడా తిరస్కరించును. మనసునకు కలుగు వ్యాప్తికి యేపనియును లేక నిరాధారముగానుండ సాధ్యమగునాయన మనంబుతల్లడిల్లదే! లోకాతీతమునకు పోవలెననెడిభ్రమ యెవనికిని గలుగదు. అథవా యెవరైనను గాఢతెంపునువహించి లోకమువిడిచినను అపారంబైన భీతికలవారై మేరలేని సంకటమున దారితెలియక విచార

వార్ధిని చేరి నోరుకదుప వీలులేక ఆరటమొందును. లోకము ను విడచి బయలువెడలినవారిలో ఒకఅడుగువచ్చి వెనుకకు పోయినవారలు కొందరు, రెండడుగులువచ్చి వెనుకకు పోయిన వారలు కొందరు, మూడడుగులువచ్చి వెనుకకు పోయినవార లు మఱికొందరు పెక్కుమాటలేల? అతీతము యింకొక అడుగులో యున్నదనగా అంతు తెలియక తిరిగివచ్చినవారు కూడా గలరు. క్రియకు ఎటయినను లోకమును విడచినతరు వాత అతీతమును చేరేవరకు మధ్యకలిగే దీర్ఘ శ్రమను సహిం చినవాడే బ్రహ్మవిష్ణు మహేశ్వరులకును నతీతుడు. అనగా లోకాతీతుడు. శుద్ధ నిర్గుణ నిరాకార అద్వితీయ పరబ్రహ్మ స్వరూపుడు. పరమహంస.

3 దీపమును గూర్చి.

ఇక్కడ మనమొక యిల్లు కలిగియున్నారము. అది యీ గోడమొదలుకొని యాగోడవరకున్నది. దానిలో ననేక వస్తువులుండె. అందుకొన్ని గాన్పించుచుండె, మరికొన్ని గానం బడకుండె, కారణంబేమన అందొక దీపముకలదు. అదికొంత మేర ప్రకాశించుచుండె. మరికొంతమేర ప్రకాశింపకుండె. దీపమెంతవఱకు ప్రకాశించుచుండెనో అంతవరకుగల వస్తు వులు తెలియుచుండె. మిగిలినవి తెలియకుండె. దీపమంతటా ప్రకాశించునెడల గృహమునందుగల సర్వమును తెలిసికొనవ చ్చునుగదా!

ఇట్లే ప్రపంచమనునది యొకటికలదు. అదియనేక చిత్ర విచిత్రములు గలదిగానుండె. ఉన్న సర్వంబులో కొంత దెలియబడుచుండె. మరికొంత తెలియబడకుండె. కారణ మే మన యిందు దీపమును బోలిన యోచనయనునది యొకటి కలదు. అదియెంతవరకు ప్రకాశించుచుండెనో అంతవరకు తెలియుచుండు. మిగిలినది తెలియకుండు. యోచన నంతటా కలవారమైనెడ సర్వ ప్రపంచమును తెలిసికొనవచ్చును. సర్వ మును తెలిసికొనుటకు త్రోవ యిదిగానుండ మనవారు పెక్కు భ్రమలలోజిక్కి ముద్రలనియు, ఆసనములనియు, ఉప వాసములనియు జప, తప, వ్రతములనియు తీర్థ యాత్రలనియు, నిట్లెన్నెన్నో జెప్పెదరు. సర్వమును తెలిసి కొనుటకొక యోచ న తక్క మరి దేనిచేతను తెలియబడ నేరదు.

4 పాటునుగూర్చి.

శిష్యుడు:— ప్రశ్న:— గురువరా, పుడమిలో పిపీల కాది బ్రహ్మావరకుగల జీవరాసులెల్ల యేదోయొక పాటుకలవి గానున్నవి. కారణంబెయ్యది?

గురువు:— ఉ:— శిష్యా, జగతిలోగల అనంతకోటి జీవరాసులు పడు పాటంతయును, ఆనందమను ఫలితమును అనుభవింప జేయునదిగా యుండెను. కాని పాటు రెండువిధ ములుకలదిగానుండె. ఎందుచేనన పాటువల్లకలుగు ఫలితమన బడు యానందపదవి ద్వయమగుటచే, అందొకటి విషయమున

కలుగునది; రెండవది నిర్విషయమున కలుగునది. అనగా విషయానందము, నిర్విషయానందము. అందు విషయానందము నొసంగు పాటుపలు విధములు గానుండె. ఎందుచేనన విష యంబులు వివరించ నలవిగాని విభాగముల యందుండు టచే, దీనినిబట్టి పాటున్నూ అటులేయుండును. నిర్విషయము యేకత్వము. దీనినిబట్టి ఫలితము యొక్కటే విధముగా నుండును. గాన పాటును యిటులేయుండును.

గురువరా! ఆనందము రెండు విధములుగా యున్నప్పుడు, పొందతగిన దేది? తగనిదేది? రెండును పొందతగినవేనా! శిష్యా కాదు. విషయానందము విసర్జించవలసినది. నిర్విషయా నందము సంపాదింప వలసినది. ఎందుచేనన విషయానందము అనిత్యము. విషయముల కెప్పుడు నిత్యగతి లేదు. నిర్విషయ మన్ననో మార్పులేనిది. సదా యొకటేరీతిగా యుండునది గాన, దీన ప్రకాశించు యానందము నిత్యానందము. ఈ తేడానుబట్టి విషయానందము, విసర్జించ వలసినదనుటకు సందేహమేలేదు. బుద్ధిమంతులైనవారు నిర్విషయానందమే యానందమందురుగాని అది కాని దానిని యానందమను టయే లేదు. చక్కెర తిననేర్చినవా డయ్యేటంతవరకు చవుడు తినడమనేది దుఃఖముగా తోచనిరీతి నిర్విషయానంద మనుభవించేవా డయ్యేటంతవరకు, విషయానందము దుఃఖ ముగా తోచదు. ఇందుచేతనే అజ్ఞానులు ప్రకృతి ద్వయదో

షంబులను బాయక, పలువిధముల పాటుపడుచు విషయా నందము కొఱకు ప్రయత్నింతురు.

గురువరా:— ఇది దుఃఖమైనయెడ ఆనందమనెడి పేరున పిల్చుటకు కారణ మెయ్యది.

శిష్యా:— ఆనందమనెడి పేరు చెల్లుగాని, నాశనంబున దుఃఖరూపమగుటచే, దుఃఖమనియే చెప్పబడును. ధనదార పుత్రాది గాగల ప్రపంచవిషయంబులన్నియు యనిత్యంబులే. ఉండుటయందు యానందము కనుబరుచు చున్నవి. లేకపోవుటయందు దుఃఖము నొసంగుచున్నవి. అందుచే క్రియకు యీ విషయానందము దుఃఖమని పిలువదగును. ఇప్పుడు జ్ఞానముచే విచారించిచూడ, నిర్విషయానందమే యానందమనుటకు, సందేహమేమియులేదు. ఎట్టివెట్టివాడైనను సుఖముకొఱకే పాటుపడుగాని, దుఃఖముకొరకు పాటుపడడు. దుఃఖరూపమగు విషయానందము కొఱకుపాటుపడువాడు, అజ్ఞాని యనబడును. అద్వితీయ భాగ్యమున శంక లేని నిర్విషయానందము కొఱకు పాటుపడువాడే జ్ఞాని. ప్రాపంచమన విషయముకలది. ముందు సుఖము వెనుకదుఃఖము కలదు. ఈ సుఖము గడచినపిదప కలుగునది చిరకాల దుఃఖము. ప్రపంచమందు ముందు సుఖము వెనుక దుఃఖమున్నదని యెంచబడినపుడు, ప్రపంచ విలక్షణో పరతియందు,ముందు దుఃఖము వెనుక సుఖముండును. యీదుఃఖమున కోర్చినతరువాత

శేషించినది శాశ్వత సుఖము. మొట్టమొదట వెలుతురునం దుండి పిదప చీకటిలో కేగుట కలిగనేని, యాచీకటి, చీకటి గాక అందు గాఢముగా యున్నట్లుగా గూడ సంభవించును. ఇట్లే ముందు సుఖము, వెనుక దుఃఖము గల ప్రపంచ సుఖము నకు లోబడినవాఁడు సుఖస్థితి గడిచిన తరువాత మిగిలిన దుః ఖము దుఃఖము గాయుండుటగాక అందుగాఢముగా యున్నట్లు గూడ సంభవించును. ఇది యిట్లుండ చీఁకటి యందుండి తరువాత వెల్తురు కేగు వానిస్థితి విచారించి చూతుమేని ఆయా వెల్తురు వెల్తురుగా యుండుట గాక అందు గాఢంబుగాయు న్నట్లు గూడ సంభవించును. ఇట్టిరీతిగానే ముందు దుఃఖము వెనుక సుఖము కలదై యున్న పరమార్ధసుఖమునకు యపే క్షించువాఁడు, అంతము గలదియైయున్న దుఃఖ స్థితిని తొలగిన తరువాత మిగిలిన సుఖము సుఖముగాయుండుటగాక, అందు అధిక గాఢముగాగూడయుండును.

---

5 మనసును గూర్చి.

మనసువల్ల చెప్పఁబడె సర్వ విషయములు కలిగినవై యున్నవి. సర్వవిషయములకు మనసే ముఖ్యకారణము. మన సే సర్వవిషయములను తెలియజేయుచున్నది. కాబట్టిమనము మనసునే తెలుసుకొనుట ముఖ్యమైనపనియై యున్నది. మన సుయెట్లు తెలియబడును. ఈ చెప్పంబడు సర్వ విషయములును

మనసు తెలియ బర్చేదియై యున్నప్పుడు, మనసువల్ల తెలియబడిన యీసర్వవిషయముల ద్వారా మనసు తెలియబడునా యన తెలియబడనేరదు. చెప్పంబడే సర్వవిషయములలోనే విషయము ద్వారానైనను మనసు తెలియబడ నేరదన్నప్పుడు మనసు తెలియబడే దెట్లు? చెప్పంబడేసర్వ విషయముల ద్వారా మనసు తెలియ బడనేరదని తెలుసుకొన్నవారమైచెప్పంబడే సర్వ విషయములు లేనివారమైన యెడ మనసు విషయములను గురించి గుర్తించుటకు విషయము కనబడనందున అప్పుడుతాను ఒక్కటి తక్క తదితరమేమియులేనందున మనసుతన్నుదా తెలుసుకొనే పని కలదై యుండును. ఎట్లన మనసు యెప్పుడు యేదో యొకవిషయమును గుర్తించే శక్తి గలదై యుండును. మనసు గుర్తించుటకు విషయ మొక్కటైనా లేక పోవుటచే మనసు తన్నుదా తెలుసుకొనేపని కలదై యుండును. విషయమున్నంతవరకు తన్నుదా గుర్తించుకొనే పని కలదిగా యుండదు. విషయలేమిస్థితి మనసునకెప్పుడు గల్గునో అప్పుడు తన్నుదా తెలుసుకొనే పని గలదిగా నుండును.

6 మాయా మనసులను గూర్చి.

అయ్యా తెలియబడే దేమిటి? మాయ. తెలియబఱచే దేమిటి? మనసు. తెలియబడేది లేక పోతే, తెలియబఱచే దేలాయుండును? లేనిదిగాయుండును. తెలియబర్చేది లేకపో

తే తెలియబడేదేలాయుండును? లేనిదిగానే యుండును. తెలియబడేది యున్నదనినపుడు తెలియపఱచేది యున్నది. తెలియపఱచేది యున్నదని నప్పుడు తెలియబడేది యున్నది. తెలియబడే దానివలన తెలియపఱచేది, తెలియపఱచేదాని వలన తెలియ బడేది యున్నది. ఇది లేనప్పుడది అదిలేనప్పుడి ది యున్నదనుటకు శబ్దమే లేదుగాన, మన మెరుగవలసినదేమ నిన మాయను విడిచి మనసు, మనసును విడిచి మాయ, యుండడమునకు సావకాశము లేదు. ఈ రెంటిలో యొకటి లేదంటిమేని తోడనే రెండవది కూడా లేకపోవును. ఒకటికల దంటిమేని రెండవది కూడ కలదియగును. ఇందుకు సమ్మతమే మనిన, నేనునీవు యనుకొనడమే సాక్ష్యము. "నేను" అనుకొనుటవలన "నీవు", "నీవు" అనుకొనుటవలననేను యుండుటగ ల్గె. "నీవు"అనడము లేకపోవునెడ" నేను" అనడము, నేనుఅనడము లేకపోవునెడ "నీవు" అనడము కలదే? లేదు. ఎచ్చట మాయ యున్నదో అచ్చట మనసుయున్నది. ఎచ్చట మనసు యున్న దో అచ్చట మాయయున్నది. మాయయెంతగా యేరీతిగా యున్నదో మనసు అంతగా ఆరీతిగానేయున్నది. మనసు యెంతగా యేరీతిగా యున్నదో మాయ అంతగా ఆరీతిగా నేయున్నది. మాయ యెంత వరకుండునో మనసు అంతవరకే నుండును. మనసు యెంతవరకుండునో మాయ అంతవరకునుం డును. మాయయెప్పుడు లేకపోవునో మనసు నపుడే లేకపోవు

ను. మనసు యెపుడు లేకపోవునో మాయ యపుడే లేకపోవు
ను. దీపమును విడిచి తేజస్సు తేజస్సును విడిచి దీపముయుం
డడము సావకాశము లేనిరీతి. బెల్లమును విడిచి తీపి, తీపిని
విడిచి బెల్లము లేనిరీతి.ఈదృష్టాంతముల ద్వారా యెవరంతట
వారే తెలుసుకొన వచ్చును. వ్యవహారమున"మాయ,మనసు"
అని చెప్పంబడును. పారమార్థమున, మాయయే మనసు, మన
సేమాయ అని చెప్పంబడును. వ్యవహారమున నొక్కటనుట
కు, పారమార్థమున రెండనుటకు వీలు లేదు. కాబట్టి వ్యవహా
రమున పారమార్థము,పారమార్థమునవ్యవహారముశంకగానుం
డె గాన, మనమీ రెంటిలో యేపక్షమునకుబోయిననుశంకగల
వారమగుదుమే కాని అతీతము కాదు. అనగాయెక్కడనైనను
శంకగాయున్నది అతీతము కాదనుట అతీతమే గదా. కాబట్టి
యేపక్షమున కేగినను అతీతము కాదని యెరుంగవలయును.
ఏదతీతమనగా యొకదానికి మరియొకటి శంకగాగనబడు యీ
రెండు పక్షములు కానిదియేదో అదియే అతీతము. అదియేదన
ఏదో,ఏమో,ఇది,అది యని చెప్పటకువీలు లేదు.వీలు లేదనుటకు
వీలుకలదా! ఇట్లుగా చూడ శబ్దశూన్యముగాన యెవరికివారే
తెలుసుకొనవలెను. ఒకరు అడుగుటకు మరియొకరు చెప్పట
కు వీలు లేదు.

7. మంచియనిపించుకొన నెత్నించువారి కష్టమును గూర్చి.

ఈభూలోక మందు, సందరి కంటె నెక్కున, యెక్కునలో యెక్కువ కష్టమొందు వారెవరని ఆరాదీసి విచారించి చూడ జూడ మంచి వారనిపించు కొనువారే. అయితే మంచివారనిపించు కొనుట తప్పా? మంచి వారనిపించు కొనుట తప్పే. అయితే మంచివారు కాగూడదా యేమి? మంచివారే కావలె. ఇందుకు శంక లేదు. మంచివారే కావలెనని యొప్పుకుంటూ, మంచివారనిపించుకొనకూడదా? మంచివారనుట యనునది యేరూపేణ యున్నదందు రేని, మంచివారగుట యందు మంచివారే కావలెగాని, మంచి వారని పించుకొనుటయందుమాత్రము మంచివారనిపించుకొన రాదు. అయితే చెడ్డవారనిపించు కొనవలెనా యేమి? చెడ్డవారనిపించుకొనుట కాదు, కాని బహుజాగరూకతతో మంచివారనిపించు కొనుటయందు కనబడకూడదు. కనబడిన వచ్చిన నష్టమేమనిన, మంచివారనినతోడనే చెడువారి చేతిలో జిక్కిన వారగుదురు. కాబట్టి ఎక్కడ, యెప్పుడు, యెందున, చెడువారనబడిన మోాయనెడి భయమందు పూర్ణులగుదురు. చెడువారు చెడువారనిపించు కొనడమందు చెడువారేగాన వారి కాస్థితి యందు భిన్నము లేదు. మంచివారు మంచివారనిపించు కొనుటయందు చెడ్డవారనిపించు కొందుమేమోయనెడి భిన్నము కలవా

రై యుందురు. ఇప్పుడు మంచివారనిపించు కొనేవారు భిన్న ము కలవారై యున్నారుగాన యీ కారణమునుబట్టి మంచి వారనిపించు కొనుటకు ప్రయత్నించువారు, మంచివారో చెడు వారో యోచించిచూడుడి! మంచియనుట తోడనే చెడు అనునది కలుగక పోయినప్పటికి చెడుఅనుటకు కారణము దా నంతటదియే కలిగియున్నది. చెడుఅనుటతోడనే మంచియనక పోయినప్పటికి మంచియనుటకు కారణము దానంతటదియే కలిగియున్నది. ఇప్పుడు మా యభిప్రాయమేమన చెడువారని పించు కొనవలెనని చెప్పుటకాదు. ఇందుకు సమ్మతము పైనే చెప్పంబడియె. మాదగు ముఖ్యాభిప్రాయంబియ్యది. ఏమన మంచివారనిపించు కొనకుండా మంచివారుగా మెలకువతో సం చరించిఅతిత్వరలోమంచినికూడా మీరి చెడుమంచీ కాని,మంచి చెడూ కాని, అద్వైతు లయ్యేదరేని అతీతు లగుదురు. అందే వంకయును లేదు.ఎందైనను సమ్మత ప్రభావము. ఇందుకుదృష్టాం తర మేమన:— బిడ్డాధికారికి వేదన లేదు, లడ్డాధి కారికి వేదన లేదు, నడుమ వాడే యిడుమల పాలగును.

8. చిమ్మటపురుగును గూర్చి.

మహినొక మనుజుడు యొకపెట్టెను గలిగియుండెను. అందొక బట్టయుండె. అందొక చిమటయుండె. వస్త్రము

చెమటను యెఱిగినవాడై బాగుకొఱకు అనేక దేశములు, అడవులు తిరుగుచుండె. ఏదేశమునకు పోయి నివసించినా, యే అడవికి పోయి నివసించినను సేగిపోకపోయె. కారణంబేమన పెట్టెయందున్న చిమటను పెట్టెయందే యుంచి యెక్కడికిపోయినా లాభము కలదా? పెట్టెయందున్న చిమటను తీసివేసిన పిదప యెక్కడకయినా పోవలసిన పనియున్నదా ? లేదు. ఇట్టి రీతిగానే పెట్టెయనగా మనసు, బట్టయనగా హాయి, చిమ్మట యనగా సంకల్పము. మనసునందున్న సంకల్పమును మనసునందే యుంచి యెక్కడికిపోయినా యేమిలాభమున్నది. మనసునందున్న సంకల్పమును తీసి పారవైచిన పిదప యెక్కడికైనా పోవలసిన పనియున్నదా? లేదు. హాయినిచెరచు సంకల్పము మనసునందున్నదని తెలియపరచు యెరుకయే విలక్షణ జ్ఞానము. ఈ విలక్షణజ్ఞానము యెట్లుకలుగుననిన హాయిని జెరచునది యేమిటి యెక్కడనున్నది యనెడి విచారణద్వారా సంభవించవలె. ఈ విచారణయే హాయినినిలుపుటకాధారముగాని వేరొకటి కాదు.

9. అశుద్ధపుముద్దలను గూర్చి.

ఒకచోట ముగ్గురుమనుజులు కలరు. వారి చేతుల యందు క్రమేణ పెరుగు మూడశుద్ధపుముద్దలుండె. అందు

మొదటివాఁడు తనచేతిలోఁగల సుద్దవల్లకలుగు చెడుగాలికి సహించి పారవేయలేక రోఁగియగుచు బాధ నొందుచుండె. రెండవవాఁడు తన కరమునఁగలముద్ద చెడుగాలినోఁసంగునదిగా నెఱిఁగినవాఁడయ్యు సరగున పారవేయలేకపోయె. కారణ మేమన, తనకరము పారవేయుటకు తగిన సత్తువలేనిదిగా యుండుటచేత. మూఁడవవాఁడు తనహస్తమునఁగల ముద్ద చెడుగాలి కలదగుట యెఱిఁగి అసూయపడి తోడనె పారవేసి సుఖించెను. ఇట్లుగానె కొందరు ప్రపంచవిషయవాసన దుఃఖరూపంబైనదని యెఱుగక రక్తిగానెంచి వర్జనకు పాత్రులుగాక చిరకాలం బాధకు ఆప్తులగుచుందురు. మరికొందఱు ప్రకృతి యక్కఁమాలినదని చక్కఁగానెఱింగియు గ్రక్కునవిడువకుండిరి. హేతువేమన వారిమనసులు విడదగిన సాహసము లేనివగుటచే. ఇంక కొందఱు జగంబెప్పుడు ఆహ్లాదకరంబుగ గన్పించక దుఃఖకరముగా యున్నదని యెఱిఁగి తక్షణమే దానిరూపు మాపుజేతురు. హేతువేమన పౌరుష సమన్వితహస్తంబున నిండి నిబిడీకృతంబుగయుండు మనంబులగుటంబట్టి. మొదటివారు అధమాధములు. రెండవవారు మధ్యస్థులు. మూఁడవవారు ఉత్తమోత్తములు.

10. అంతశ్శుద్ధిని గూర్చి.

తెల్లనిగోడమీాద నల్లనిచుక్క యెంత చిన్నదైనను వెల్లడిగా గోచరించును. అట్టిరీతిగానే జాగ్రతగల మనంబున సంశయమెంత చిన్నదైనను, సవిస్తారముగా గమనించును. గోడ మురికిగాయున్నయెడ, చుక్క యెంతపెద్దదయినను గోచరించదు. అట్టిరీతిగానే మనసు అజాగ్రతగా యుండెనేని సంశయమెంత పెదదయినను తెలియబడదు.

11. చంద్రుని గూర్చి.

చంద్రుడు తనచుట్టు మబ్బుకలిగి యున్నవాడగుటంబట్టి చుక్కగా తెలియవచ్చె. అట్టిరీతిగానే దేవుడు తనచుట్టూ భ్రమకలిగి యుండుటచేత జీవుడుగా గానంబడుచుండెను. మబ్బువిడినకొలది చంద్రుడనుటకు ముఖ్యంబైన లక్షణంబులు దోచంబడును. ఈతీరుగానే భ్రమ నివారణంబైన కొలది దేవుండనుటకు తగు సూచనలు గోచరింపబడును. త్రికాలములయందు చంద్రుడు చంద్రుడేగాని చుక్కయనుటతప్పు. అట్టిరీతిగానే త్రికాలములయందు దేవుడు దేవుండేగాని జీవుడనుట అబద్ధము. చంద్రుడు చుక్కనడ మనునది మబ్బుయొక్క ఆరోపితముగాని సత్యముగాదు. అట్టిరీతిగానే దేవుడు

జీవుడనుట భ్రమయొక్క ఆరోపితముగాని వాస్తవము కాదు. మబ్బును తొలగించుటకు గాలి యెట్లవసరమో భ్రమను తొలగించుటకు గాఢవిచారణ కావలసియున్నది.

12. కుమ్మరపురుగు సామెతను గూర్చి

లోకమందు వేదాంతులు కుమ్మరపురుగును బురద యంటని రీతి సంసారమందుండి మే మేపని జేసినను మాకు నంటదని, చెప్పుదురు. కుమ్మరిపురుగు సామెత సత్యమే కాని వాడుకయందు భేదముగా నుండె. కుమ్మరి పురుగునకు బురద నంటించినను ఎట్లు అంటదో అట్లే వేదాంతులకు సంసారమందు విషయముల గల్పించినను అంటనివారలై యుండవలెనుగదా! ప్రపంచమందన్ని వృత్తులు జేయుచు దుఃఖములను బొందుచు మాకు నంటవని జెప్పెడి వేదాంతుల మాట యెంతసత్యమో యోచించి చూడుడీ! వృత్తిరహితమందు పనిలేనివారలై యుండవలెనుగాని, పనికలవారలై యున్నంతవరకు, విషయముండును. విషయమున్నంతవరకు మాయయుండును.

13. పరిపూర్ణమును గూర్చి

పరిపూర్ణము రెండువిధములుగా నున్నది. ఎట్లన:— ఖండమని, అఖండమని. ఇచ్చట నొక శంకయున్నది. ఏమన,

పరిపూర్ణమంటూ, అందు ఖండమేమి, అఖండమేమి యనున
ది. ఇందుకు సమ్మతము క్రింద విరళముగా తెలియపఱ
చెదము:—

తన్నుదా మఱచినది యెరుక. తన్నుదా నెఱిగినది ఖండపరిపూర్ణము. తన్ను దానెరిగి మఱచినది యఖండ పరిపూర్ణము. ఎరుకగానున్నదేది, ఖండపరిపూర్ణముగా నున్నదేది, అఖండపరిపూర్ణముగా నున్నదేది యనెడిశంక:— ఎరుకగానున్నది మనసె, ఖండపరిపూర్ణముగ నున్నదియు మనసె, అఖండపరిపూర్ణముగ నున్నదియు మనసె. ఎప్పుడు మనసు యెరుక, ఎప్పుడు మనసు ఖండపరిపూర్ణము, ఎప్పుడు మనసు అఖండపరిపూర్ణము? తన్నుదా మఱచియున్నప్పుడు యెరుక, తన్నుదా దెలుసుకొన్నతోడనే ఖండపరిపూర్ణము, తన్నుదా తెలుసుకొని మరచిన పిదప అఖండ పరిపూర్ణము. ఎరుకయందు సుఖదుఃఖాదులు గలవు. ఖండపరిపూర్ణమందుకూడా సుఖదుఃఖాదులు కలవు గాని, సమదృష్టియందుండుటచే లేనివే యనబడు. అఖండపరిపూర్ణమందు అసలు అనుభవమే లేదుగాన భాషయే లేదు.

శిష్యా:— పరిపూర్ణము రెండువిధములుగా భాగించినరీతి, యెరుకకూడా రెండు విధములుగా భాగింపబడెను. ఒకటి మలినమందు, రెండవది శుద్ధనుందు. మలినపుటెరుకగాను,

శుద్ధమెరుకగాను. మలినపుటెరుకయనగా కలనైనను తన్ను దానెరుగనిది. శుద్ధమెరుక అనగా అప్పుడప్పుడు తన్నుదానె రిగి యెరిగినరీతి నడువక హఠాత్తుగా మరచిపోవునది. ఖండ పరిపూర్ణమనగా, తన్నుదానెరిగి యెరిగినరీతి మరవకనడుచు నది. ఈ ఖండపరిపూర్ణమే శుద్ధములో శుద్ధమనబడును. అఖండపరిపూర్ణమనగా:— (1) తన్నుదా నెరుగకుండుట, (2) ఎరిగి యెరిగినరీతి నడువకమరచుట, (3) ఎరిగి యెరిగిన రీతిగా మరువక నడచుట, ఇవి మూడును చల్లారిపోయినది, ఏమియు లేనిది, ఏమియును కానిది.ఇచ్చట శంకయొకటి కలదు. ఏమనః—మనసు మలినపుటెరుకగాను, శుద్ధమెరుకగాను. ఖండ పరిపూర్ణముగాను, అఖండపరిపూర్ణముగాను, యున్నదిగా యున్నదని చెప్పినాము. ఒకటియే యిన్నివిధములుగా యెట్లు న్నది యనునది. ఇందుకు సమ్మత మేమనినః—

ఒకలాంతరు కలదు. అది నాలుగు రంగులుగల యద్దములు కలదాయె. అందొకటి యెర్రనిది, రెండవది నల్లనిది, మూడవది పచ్చనిది, నాల్గవది పూదావి. అందొక దీపముండె.అది నాలుగువిధములుగా ప్రకాశించుచుండె. దీప ములు నాలుగాయెనా? కావు. ఒక్కటేనాలుగు విధములు గాగనబడుచుండె. కారణమేమన, దీపముపొందియున్న అద్ద ములయొక్క రంగులు భేదముగా యుండుటంబట్టి. రంగుల భేదమునుబట్టి దీపమునకు భేదపు పిలుపు గలిగినట్లు, మనసు

పొందియున్న అనుభవము భేదముగా యుండుటంబట్టి మన సునకు భేదనామములు కలిగెగాని, అసలు వస్తువ ఒక్కటే అయి యున్నదనుటకు సందియములేదు.

శిష్యా:— మొత్తముమీద; యెరుకని, ఖండ పరిపూర్ణమని, అఖండ పరిపూర్ణమని, మూడు విధములుగా చెప్పుకొన్నజాలు. ఎరుక కట్టెవంటిది. ఖండపరిపూర్ణము నిప్పువంటిది. అఖండ పరిపూర్ణము బూడిదెవంటిది. కట్టెయందు కాల్పబడె గుణ మెట్లున్నదో, యెరుకయందు ఖండింపబడె గుణము యట్లే యున్నది. నిప్పుయందు కాల్చెడి గుణమెట్లున్నదో, ఖండ పరిపూర్ణమందు ఖండించెడిగుణము నట్లేయున్నది. బూడిదె యందు కాల్పబడెడిగుణము, కాల్చెడిగుణము, యీద్వయ ము యెట్లులేదో, అఖండపరిపూర్ణమునందు ఖండించెడి గుణ ము, ఖండింపబడెడి గుణము, ఈ రెండు అట్లేలేవు. ఎరుక గలవాడు తన్ను ఆనందింపచేసికొనుటకు స్వతంత్రాధారము కలవాడుగాని, యితరాధారము కలవాడుకాని కాడు. (యీ యిద్దటిలో యెవడుకాని వానివంటివాడు) ఖండ పరిపూర్ణుడు యితరాధారము కలవాని వంటివాడు. అఖండ పరిపూర్ణుడు స్వతంత్రాధారము కలవానివంటివాడు:— ఎరుకకలవాడు, అత్తచే పోరుబడెడి కోడలువంటివాడు. ఖండ పరిపూర్ణుడు అత్తసమ్మతముగల కోడలు వంటివాడు. అఖండపరిపూర్ణు డు అత వంటివాడు.

శిష్యు:— పరిపూర్ణమనడమందు, పరిపూర్ణమంటూ, ఖండ మేమి, యఖండమేమి యనెడి శంక కలదని, అందుకు సమాధానము దిగువ చెప్పెదమని చెప్పినారము. అందుకుసమ్మతము యిచట చెప్పంబడు; యేమన:— ఏయాధారము లేని మనుజునకంటె, యేతీరునైన యితరాధారము గలవా డతీతుడేగదా; సందేహము కలదాయన, లేదు. ఏదోయొక యితరాధారముకలవాని కంటె స్వతంత్ర్యాధారము కలవాడే అతీతుడు. అతీతులనడమందు యిద్దరు సమానముగానే యున్నారుగాని, యితరాధారము స్వతంత్రాధారమనడమందు భేదముగా యుండె. అట్లనుటంబట్టి యొకడు పూర్ణమునుఖండము కలవాడని, రెండవవాడు అఖండుడని చెప్పుటకు హేతువాయె. అత్త చేపోరుబడెడు కోడలుకంటెను, అత్తసమ్మతముగల కోడలతీతురాలే. అయినను, అత్తయే యనడమందు అతీతము అఖండముగా యుండునట్లు గ్రహించవలెను. అట్లుగానే యొరుకకు అతీతము ఖండపరిపూర్ణము. ఖండ పరిపూర్ణమునకతీతము అఖండ పరిపూర్ణము. యొకయూరిలో నొకసవుకరి కలడు. వానిపైన నొకప్రభువుండె. అలవానిపైన మరియొక ప్రభువుండె. ప్రభువు యనడమందు, చివరయిద్దరునూ సమముగానేయున్నారు. అయినను ప్రభుత్వమందు ఖండాఖండమున్నట్లు చూడుము.

శిష్యు:—కట్టెను కట్టెతో రాచగా నిప్పాయె. నిప్పయినతో

డనే కట్టెయొక్క నామరూప క్రియలు శూన్యమాయె. పిదప కట్టెయొక్క నామరూపక్రియలు శూన్యపరచిన నిప్పు తానంతటదియె చల్లారె. అట్టిరీతిగానే యెరుక యెరుక తర్పగాతర్పగా ఖండ పరిపూర్ణమాయె. ఖండపరిపూర్ణ మయినతోడనే యెరుకయొక్క నామరూప క్రియలుశూన్యమాయె, పిదప యెరుకయొక్క నామరూప క్రియలు శూన్యపరచిన ఖండపరిపూర్ణము దానంతటదియె చల్లారె. నిప్పుచల్లారిన పిదప శేషించినది బూడిదయయినట్లుగా, ఖండపరిపూర్ణము చల్లారిన పిదప శేషించినది అఖండపరిపూర్ణమాయె. కట్టెనశించుటకు నిప్పుకావలసిన రీతిగా నిప్పునశించుటకు యేమయినా కావలసివచ్చెనా? లేదు. అట్టిరీతిగానే యెరుక నశించుటకు ఖండపరిపూర్ణము కావలయుగాని, ఖండపరిపూర్ణము నశించుటకు కావలసినది లేనేలేదు. కట్టె నశించేవరకు నిప్పు యెట్లు పనిగలదై యుండునో, యెరుక నశించేవరకు ఖండపరిపూర్ణము అట్లేపనిగలదయి యుండును. కట్టెనశించిన పిదప నిప్పుపని లేనిదై చల్లారినరీతి యెరుక నశించిన పిదప ఖండపరిపూర్ణముపని లేనిదై చల్లారును.

14. ఆశాసామర్థ్యతను గూర్చి.

:o:-

ఆశచే లోకాలోకంబులను మునిగింపవచ్చు. సూర్య చంద్రాదులను స్థానంబులనుండి దప్పింపవచ్చు. భూమి యాకాశంబులను తల్లడిల్లునట్లు గావింపవచ్చు. మహి పర కాయ ప్రవేశ విద్యలను జూపవచ్చు. నీరు, నిప్పు,ముండ్లపై నిండుమక్కువతో బరుండియుండవచ్చు. నేనుసమాధి కేగు చున్నాడనటంచు చక్కగా వక్కాణించి చెప్పవచ్చు. భం గరహిత సత్సంగంబు నొసంగెడి యంగీలనే కంబులను ధరిం పవచ్చు. ఆకాశ గమనంబుసేయ వచ్చు. అదృశ్యమై మరియొ కచోటగాన్పించవచ్చు. కోట్లకొలది ధనమునుకుప్పలుబోసిచూ పవచ్చు. కనకపుకొండలైయినట్లు గావింపవచ్చు; పుట్లకొలదిబి య్యపన్నమును దినవచ్చు. బుడ్లకొలదిసారాయిని త్రాగవచ్చు. వేలకొలది వత్సరంబులు జీవించియుండవచ్చు. తల్లక్రిందులుగా తపసులను జేయవచ్చు. సముద్రము యుప్పొంగురీతి మహాకవి యైయుండవచ్చు. అన్నపానీయంబులను గ్రిన్ననమానవచ్చు. హేమాద్రినెత్తిహస్తంబున నాడింపవచ్చు. సప్తకోటి మహా మంత్రాది యోగంబులనన్నింటిని సాధింపవచ్చు. అకటా ఆశ చేయివియన్నియు జేయువచ్చునుగాని, ఆశయనెడిరెండక్షరము లర్థంబెరింగి అలయూ ఆశనుగోసి అహరహిత,అద్వైతీయ పర బ్రహ్మస్వరూపమును గాంచ గల్గుట కష్టసాధ్యము.

15. మనోస్థితిని గూర్చి.

-:o:-

నిర్వికల్పసమాధి నిష్ఠాగరిష్ఠులనంబరగి, చలియెండవా నలకోర్చి, నిద్రాహారంబులనువిడిచి, నడవులకుంబోయి యనేక వేలవత్సరంబులు తపసులంజేసి, మహాఋషీశ్వరులటంచు వక్కాణింపబడిన వారలే చెడిరనెడివార్త నాలించ నాదుమ నంబున సంశయముదోచుచుండె. అదియేమన, సర్వవికారసంగమైన సంసారబంధమునజిక్కి మనుజులెట్లు దేహ, శాస్త్ర, కులాభిమానంబులనువీడి, పదియారవవన్నె మేలిమిబంగారంబునుంబోలు స్ఖలనరహితంబయిన మనంబును వశపరచుకొని శాశ్వతసుఖానందసముద్రమున తాండవమాడగలరా యనెడుభీతి విస్తరిల్లుచున్నదే! హా శ్రీవిజ్ఞానానందవిలాసినీ! తన్మయానందస్వరూపిణీ! అంబా!.

16. ఆత్మజ్ఞాన మార్గ ప్రశంసను గూర్చి.

-:o:-

శిష్యుడు:— ప్ర:— గురువరా పరమార్థమునకు త్రోవయెయ్యది?

గురువు:— ఉ:— శిష్యా లేక పోవలె.

శి:— ప్ర:— అయ్యా యేమిలేకపోవలె?

గు:— ఉ:— వత్సా నాదిగా యున్న సర్వము.

శి:— ప్ర:— దేవా యెట్లు లేకపోవును.

గు:— ఉ:— బాలకా నేనుగాక నేనుగాయున్న నేను లేని యెడ,

(పరమాత్మ యగు నేను గాక జీవాత్మగాయున్న నేను లేనియెడ)

శి:— ప్ర:— స్వామీ నేనుగాక నేనుగాయున్న నేను యెట్లు లేకపోదును?

గు:— ఉ:— శిష్యా పరమార్థమును గోరు యెరుక సంభవమైనయెడ.

శి:— ప్ర:— గురువరా అదియెట్లు సంభవమగును?

గు:— ఉ:— శిష్యా ఇట్లని చెప్పుటకు కారణము మిథ్య.

శ్రీరంగావధూతలవారి

జ్ఞానమార్గ పద్యములు.

క. దేవాది దేవసద్గురు
భావాతీతాత్మలోల • బహుళవిశాలా
కేవల నిర్గుణధామా
త్రోవేదియు నెరుగకుంటి • బ్రోవుము తండ్రీ. 1

క. ఏదరి జేర్తువొ నే యమ
బాధకు నెట్లోర్తు నీదు • వరకృపసుమ్మా
కాదన నెద్దియు సేయను
సాధులనను జేర్చుమయ్య • సద్గురునాథా. 2

క. ఇచ్ఛలు దీరక భువిలో
మచ్చరమున జేరి వట్టి • మమతలతోడన్
పిచ్చికి లోబడు చుంటిని
నిచ్చయమెరుగంగ లేక • నిజగురువర్యా. 3

క. దొమ్మరియాటగ నుండెను
బొమ్మలచోద్యమును జూడ♦పుడమీ స్త్రలిలో
నమ్మితి మిము నా మనమున
సమ్మతి నను బ్రోవు మార్య♦సద్గురు దేవా. 4

క. రాగ ద్వేషము చేతను
బాగుగ మిము గొల్వలేక♦భ్రష్టుడనై తిన్.
వేగమె నను దరి జేర్చుము
శ్రీ గురువరు నిష్కళంక♦శ్రీకర దేవా. 5

క. ఉండదు దేహము భువిలో
దండుగ మోహాదులెల్ల♦ధైర్యముతోడన్
మెండుగ గల్గుచు నుండెను
చెండాడి మార్గంబు జూపు♦శ్రీ గురువర్యా. 6

ఆ. కలనుదోచు సర్వ♦చలనంబు మేల్కొన్న
పిదప గలది యగునె♦వెదుక భ్రాంతి
తీరెనేని జగము♦నారీతి లేదయా
సంగ రహిత విమల♦రంగదాస. 7

ఆ. కొద్ది గొప్ప మిథ్య♦గురుపర బ్రహ్మంబు
శుద్ధనిర్గుణాత్మ♦సిద్ధులెరిగి
బంధములను బాసి♦వర్తింతు రిలలోన
సంగ రహిత విమల♦రంగదాస. 8

ఆ. నోరుదెరచి పలుక•దారిలేదు భువిని
ఊరకున్నవాడె•ధీరుడౌర
తారుమారులేని•బేరగాడవు నీవె
సంగ రహిత విమల•రంగదాస. 9

ఆ. పుట్టుటకును ముందు•పుట్టిగిట్టు వెనుక
యెట్టి స్థితిగల్గ దల • గుట్టు మరచి
నట్టనడుమ జనులు•మిట్టిపడగ నేల
సంగరహిత విమల•రంగదాస. 10

ఆ. అనిశ మొక్క రీతి•మనసు నిల్పెడి వార
లెందునభువిదుఃఖ•మొందబోరు
మగడు లేనియాట•తగినదై యుండెరా
సంగరహిత విమల•రంగదాస. 11

ఆ. పరుల దోషమెన్న•తెరవు గన్పడుబిన్న
నెవరితప్పు వార•లెరుగరన్న
రోగమిదియె జగము•బాగు గాకుంటకు
సంగరహితవిమల•రంగదాస. 12

ఆ. కల్ల నిజము రెండు•కల్లయేజూడంగ
కల్ల నిజము లేవి•కానరావు
తల్లి తండ్రిలేరు•పిల్లలెటులవచ్చె
సంగరహిత విమల•రంగదాస. 13

ఆ. చీకటియును వెల్గు♦నేకమైనపిదప
లోకమేదిగుడ్డ♦లేకపోవ
వుల్ల సీదలేమి♦యూహించిజూడరా
సంగరహిత విమల♦రంగదాస. 14

ఆ. జగము మిథ్యయనుచు♦తగజెప్పగొనకుండు
జగము మిథ్యయనుచు♦నిగుడనేల
జగము మిథ్యయైన♦సరగునవిడరాద
సంగరహిత విమల♦రంగదాస. 15

ఆ. అన్ని దిశలయందు♦నున్నదిపూర్ణంబు
నున్నగాదె యితర♦మెన్నిజూడ
తన్ను దానుగన్న♦తానె లేకనుపోవు
సంగరహిత విమల♦రంగదాస. 16

ఆ. రెంటికి నడుమనొక♦టొంటరిగానుండె
రెంటి నొకటిజేయ♦కుంటివేని
ఒంటి దొంటినుండ♦తంటాలు వచ్చురా
సంగరహిత విమల♦రంగదాస. 17

ఆ. పాహి కానదొడ్డి♦పగటితక్రైతనువు
వేరు కాలమందు♦వెతలుసాక్షి
సతత మేకరీతి♦సమబుద్ధిదొక్కటే
పూర్ణమాయె పుణ్య♦పురుషవినుమ. 18

ఆ. అందహీనము జగ♦మందలి విభవము
హెచ్చటంచు నమ్మ♦పిచ్చిమమత
నిశ్చయాత్మ నెరిగి♦నిలకడ గనినెడ
ముక్తికాంత గూడి♦మురియవచ్చు. 19

ఆ. మనసు నోరులకిచ్చి♦మాట్లాడ యుక్తంబె
అనిశమౌనముద్ర♦ననుసరించి
క్షమ సహితముసై న♦విమలశూరత్వంబు
వెలయజేయ భువిని♦కలదుముక్తి. 20

ఆ. లేత చింతకాయ♦జూతుమేనిధరణి
నంతయును నొకటిగ♦నమరియుండు
పండిన పిదప మది♦పరిశోధనెరిగిన
దేని కదియెయుండు♦దెలియుడయ్య. 21

ఆ. రాత్రికాలమందు♦నాత్రంబున నిశికి
దీప మొక్కదాని♦జూపినారు
పగలు వచ్చుపిదవ♦నగణితా నందంబు
రాత్రివేళదీపి♦రాదునుండి. 22

ఆ. ఎన్ని పాడివిన్న♦నేమిలాభము కద్దు
అన్నలార వినుడి♦యవనిలోన
తన్ను దాగనవలె♦తనువు మరచినెడల
సున్నగా కనుజగ♦మున్నదగును. 23

ఆ. కండువాలమీద•కండువాలనువేసి
దండిగ ధరపొట్ట•నిండజాల
కూడు తినియుదొడ్డి•పాడుజేయుటెగాని
వేడు కేమిలేదు• వెఱ్ఱితండ్రి. 24

ఆ. వట్టిగా దినుచును•వగలుజెందుచుగొప్ప
బొట్ట పెంచుకొంచు•భోగమలర
విఱ్ఱవీగుచుంట• వెఱ్ఱిమోహమెకాని
కట్ట లందుబెట్టి•కాల్తురధిప. 25

ఆ. ధనసతియును సుతుల•ధరణికాంతులువీడి
పనిగొనియును జూడ•పరమపదవి
నరయచేతియందు•నాటలాడుచు నుండు
నకట యనుభవించు•నలఘు డెరుగు. 26

ఆ. భావమునకు మీది• కేవల నిర్గుణం
దానికావలేమి•దగులబోదు
ధీవరులకు వశము• తెలియగానీయది
నీవు గనుమదీని• నిర్మలాత్మ. 27

తే.గీ. అమితవిశ్రాంతి పరమునం•దమరియుండు
సుమతిగాకున్న సుజ్ఞాన•సూటిలేదు
దమతమాది విషయముల•దగుల కెపుడు
అమల రంగావధూతయో•వితులమిత్ర. 28

క. విత్తే చెట్టుకు మూలము
విత్తననే చెట్టుగలదు•వివరింపంగా
విత్తును చెట్టును గానిది
యుత్తది బయలుండు తావు•యుర్విని గనరా. 29

క. ధనమును జూచుక ధరణిని
ఘనమని యుబ్బేటి వారి•గతులను మనమే
కనులార జూచు చుంటిమి
చనిపోయెడు వేళ వెంట•జనదది యధిపా. 30

క. వినవలె కనవలె గొనవలె
తినవలె పరిపూర్ణమందు•ధీరత గుణమున్
విని కని గొని తినకున్నను
అనయంబును సౌఖ్యదుఃఖ•మగు నే మనసా. 31

సీ. కలనైన వలదంచు•కలిమాయసంగంబు
పలుమారు మదిలెస్స•పలుకుమార్య
తలలేని చలనంబు•గలభ్రాంతివిడ నాడు
మిలమీదనిఖిలంబు•కలవరంబు
అలనాడు బుధులెల్ల•మలమూత్రముల కొంప
వెలి జేసి కులగోత్ర•ములను బాసి
వెలలేనినిర్మలా•చలభావమున జేరి
బలువైన విశ్రాంతి•బడయుచుండ్రి

తే. తెలివి లేనెడ గననేర♦మలఘుమనము
వలువు రెరుగుటకును సాధ్య♦పదవిగాదు
సలలితంబుగ విలసిల్లు♦సౌఖ్యగతిని
తెలిసిపొందుమా వేవేగ♦ధీరతాత్మ. 32

కందార్థములు.

1. కొందరు గురువులు ప్రకృతిని। యుందని భ్రమనరులు మోసమొందెదరనుచున్ ।అందంబలరగ నితరుల। సందేహ ముబాపురీతి । యుందురోమనసా ♦ వారలె వ్యసనమొందు దు రేమనసా ♦ సందు లేనత్యాస । నొందుచును నిత్య।మొం దుజూచిన భవబంధము విడువక । యుందురోమనసా ♦ వా రలె వ్యసన మొందుదురే మనసా॥

2. ఊరక వారీరలు సుహి । నేరరు వేదాంతులనెడి పేరొం దుట్లకై । ధీరులు దెల్పినరీతిగ । చోరులు బల్కెదరు వేష। ధారులే మనసా ♦ అద్భుత డంబాచారులే మనసా ♦ దా రి దెలియక బహు । క్రూరకృత్యములు । చేరినల్పెదరు విస్త రమైనకలుష। ధారులే మనసా ♦ అద్భుతడంబా చారులే మనసా॥

3. పరనిందాత్మస్తుతియును । మరువక జపియించు కపటగురు వులబోధల్ । తెరవని నమ్మిన భృత్యులు । దరి జేరరు చెడుట సత్య। మెరుగవె మనసా ♦ కలనైనను సరిగా నోమనసా ♦

తిరుగ జన్మము లేని । మరుగుజూపెదమని । తిరుగని దుర్గ
తి పెరుగ జేతురువ్యర్థ । మెరుగ వెమనసా ♦ కలనైనను సరిగా
నో మనసా॥

4. ఇప్పటి గురువుల శకునము । నొప్పగ భావించు మను
జులెప్పటికైనన్ । తప్పక చెడెద రెళస్సును । త్రుప్పనుకది త్రిం
గురీతి మెప్పగాదో మనసా ♦ ప్రియులను వెదకి చెప్పవే మన
సా ♦ విప్పిజూపరుమూడు । గుప్పెడలో ద్రవ్య । కుప్పగలదని
యేరుగరప్పుడీర్చ్చ లేరు । మెప్పగాదో మనసా ♦ ప్రియులను వెద
కి చెప్పవే మనసా॥

5. అచ్చునవది చౌకాయెను । బిచ్చపు గ్రంథంబులెల్ల జొచ్చె
ను భువిలో । చచ్చుడు గురువరులందురు । ముచ్చటగాదగిన
వారె హెచ్చిరో మనసా ♦ ఛీ,ఛీ, మోసపుచ్చునో మనసా ♦
మచ్చిక లేనట్టి । రచ్చను చేపట్టి । మెచ్చులుకో రేరువిచ్చలవి
డివారు । హెచ్చిరో మనసా ♦ ఛీ,ఛీ, మోసపుచ్చునో మనసా॥

6. అస్థిరమందురు జగమును । ప్రస్తుత గురునరులు జాల జాస్తిం
గ భువిలో । అస్థిరమస్థిరమని వెడ । సుస్థిర జ్ఞానంబుగలదె నాస్తిం
త్రో మనసా ♦ అచటచట వెదకిరో స్తినో మనసా ♦ రాస్తా నెరిగిన
వారు । మూస్తారు తమనోరువాస్తవమున్ సతీగు నూస్తిమిత
గపోరు । నాస్తి త్రో మనసా ♦ అచటచట వెదకి రోస్తి నో మన
సా॥

7. ఓటిబిద నెరి గుండియు మది । చేటగు సంసారమందు కూట
మిత్రోడన్ ।తీటొదల జేసుకొనెదరు।కాటిని బ్రతిమాలుకొరకు
బోటులోమనసా•అట్లనదగు ముమ్మాటికో మనసా•ఆటగసా
లీడు।గూటిలోబడియాగ । కాటు కొందినపిదపమాటాడకే
ష్పును। బోటులోమనసా। అట్లనదగు ముమ్మాటికో మనసా॥

8. పిల్లులుగ్రుడ్డివి యగుట చె । కొల్లలుగనుతరుముయెలుకపిల్ల
లుగూడన్ ।చిల్లరవృత్తులుసహితము।అల్లరిచేయుటకుసాగు
మెల్లగమనసా •పలువిధములకల్లరిమనసా• యుల్లముభ్రాం
తియై । దొర్లుచునుండుట । మళ్లిజన్మమునకు వెళ్లిరావడ
మౌను। మెల్లగ మనసా । పలువిధముల కల్లరి మనసా॥

9. పాపము పుణ్యంబనెదరు । పాపము పుణ్యంబుద్వయము
పాపంబనుచున్।బాపంబెరుగరు పుడమిని।పాపముహరియిం
చుటెట్లు పాపమోమనసా • పాపము జడస్వరూపమో
మనసా•వీపున గలదాని। మాపుజేయబూని।తాపమునొం
దేరు పాపాత్ములందరు । పాపమోమనసా • పాపము జడస్వ
రూపమో మనసా॥

10. ఆశను గోసినమనుజుడు । బాసినవాడగును దుఃఖపాశము
లెల్లన్ । మోసము జెందునె విషయ ప్రకాసుండై యుండ
డెచట వాసిగమనసా •యతడె పరదేశి కుడో మనసా• లేశ
మైనజడవి । లాసములంటునే । నాశన మగు లౌక్య వాస
నహరణము । వాసిగ మనసా • అతడెపరదేశికుడో మనసా॥

తప్పొప్పుల పట్టిక.

పేజి	పంక్తి	తప్పు	ఒప్పు
5	7	కలకాలము నుండునుగా	కలకాలముండునుగా
10	1	జాడగనుగోని	జాడగనుగొని
11	5	బుద్దిలోనుండ	బుద్ధిలోనుండ
13	7	ఆశ యుంచెడో	
,,	17	బాగ్య మొసగె	భాగ్య మొసగె
14	15	చోద్యమవుచు	చోద్యమగుచు
17	14	వూరక చెడెదవు	ఊరక చెడెదవు
24	4	వున్నస్థితులను	ఉన్నస్థితులను
41	17	ఐన్ను వులు	ఐస్తువులు
43	19	దుఖఃము	దుఃఖము
46	11	యెప్పదు	యెప్పుడు
47	5	లేనవ్వుడది,	లేనప్పుడది
50	14	దృష్టాంతర మేమన	దృష్టాంత మేమన
55	2	ఇందుకు	ఇందునకు
56	4	మరవక	మరువక
58	2	అందుకు	అందునకు
61	1	నిష్టాగరిష్ఠు	నిష్ఠాగరిష్ఠు
64	5	ద్వేషముచేతను,	ద్వేషంబులచే
68	16	నిర్మలాత్మ,	నిర్మలాత్మ
,,	20	వితులమిత్రి	విమలమిత్రి